


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక





సంపుటి: 4 సంచిక: 5, పేజీలు - 08

ఆదివారం, ఏప్రిల్ 28, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# బీజేపీ నినాదం ముస్లిం రిజర్వేషన్ల రద్దు

## – కాంగ్రెస్ కౌంటర్ ఏమిటి.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రిజర్వేషన్ రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. జాతీయ పార్టీలు అయిన కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల ప్రచార అంశాలుగా రిజర్వేషన్ల అంశాన్ని తీసుకుంటున్నాయి. బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలంగాణలో బహిరంగసభలో ప్రసంగించి ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. వాటిని ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారు. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి మరో చోట ఇదే రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావించారు.కేంద్రంలో మరోసారి బీజేపీ వస్తే రిజర్వేషన్లను పూర్తిగా ఎత్తివేస్తుందని హెచ్చరించారు. ఆ పార్టీ ఆ దిశగానే ప్రయత్నిస్తోందని మరోసారి అధికారంలోకి వస్తే అదే చేస్తుందని అంటున్నారు. ఇలా జాతీయ పార్టీలు రెండు రిజర్వేషన్ల చుట్టూ ఓటింగ్ ప్రయారిటీ సెట్ చేసే ప్రయత్నం చేయడం రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

### కర్ణాటకలో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసిన బీజేపీ.. కానీ

గత అసెంబ్లీ ఎన్నికలకు మందు కర్ణాటకలో ఇలా ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తూ అప్పటి బీజేపీ ప్రభుత్వం జీవో ఇచ్చింది. కానీ సుప్రీంకోర్టులో ఆగిపోయింది. కర్ణాటకలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఉన్నాయి.వాటిని రద్దుచేసి నాలుగు శాతాన్ని లింగాయత్, ఒక్కలిగలకు చెరో రెండు శాతాన్ని పంచుతున్నట్లు ప్రభుత్వం జీవో ఇచ్చింది. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకమని, అందుకే ఈ రిజర్వేషన్లను రద్దు చేస్తున్నామని అప్పటి బీజేపీ ప్రభుత్వం వెల్లడించింది. నిజానికి కర్ణాటకలోనూ మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించలేదు. 1994లో మండల్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా ముస్లింలలోని కొన్ని కులాలను ఇతర వెనుకబడిన కులాలను ఓబీసీల్లో సబ్ కేటగిరీగా చేర్చారు. ఆ కేటగిరిలోనే రిజర్వేషన్లు ఇస్తున్నారు. అంటే తెలంగాణ తరహాలోనే అక్కడ కూడా కులం ఆధారంగానే ముస్లింలకు రిజర్వేషన్లు

6లో ▶

### కర్ణాటక నమూనాను దేశమంతా

# అమలు చేస్తారని ఎద్దేవా

## – ఇండియా కూటమి ప్లాన్ ఇదేనన్న మోదీ



**ముంబై (ప్రశ్న న్యూస్)**మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమిపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు అనేది ఇండియా కూటమి ప్లాన్ అని ఎద్దేవా చేశారు. అందుకు కర్ణాటక నమూనానే నిదర్శనం అని అన్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల అధికారాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ మధ్య రెండున్నరేళ్ల చొప్పున పంచారని ప్రధాని మోదీ వివరించారు. ఇదే విధానాన్ని ఇండియా కూటమి దేశమంతా అమలు చేస్తుందని ఎత్తిపొడిచారు. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమికి మూడంకెల సీట్లు కూడా రావని అన్నారు. అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి లేకపోయినా ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు పాలించాలన్న ఆలోచన మాత్రం ఉందని ఎద్దేవా చేశారు. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలతో కాంగ్రెస్ దిగజారిపోయిందని మోదీ విమర్శించారు.

6లో ▶

### రైతులు, మహిళలకు

# జగన్ వరాల జల్లు

## – వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో విడుదల- నవరత్నాలను కొనసాగిస్తూ నిర్ణయం

## – మరికొన్ని కీలక పథకాలు ఉండే ఛాన్స్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోన విడుదలైంది. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను ఆవిష్కరించారు. 2024 ఎన్నికలకు సంబంధించి రెండు పేజీలతో వైసీపీ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఉన్న సంక్షేమ పథకాలకే నిధుల పెంపుపై జగన్ ప్రధానంగా దృష్టి సారించారు. తొమ్మిది ముఖ్యమైన హామీలతో మేనిఫెస్టోను రూపొందించారు.

- అమ్మ ఒడి, విద్యాకానుక, మహిళలకు వైఎస్సార్ చేయూత తదితర పథకాల కొనసాగింపు
- అమ్మ ఒడి పథకం కింద ఇస్తున్న రూ.15వేలను రూ.17వేలకు

6లో ▶

### ఎస్సీ, ఎస్టీలకు క్షమాపణ చెప్పండి

#### – జగన్‌కు షర్మిల బహిరంగ లేఖ



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీలకు చేసిన అన్యాయంపై సీఎం జగన్ క్షమాపణ చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ బహిరంగలేఖ రాశారు. మీ ఏలుబడిలో దయనీయంగా ఉన్న బడుగు బలహీనవర్గాలు, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) అత్యధికులు రాష్ట్రంలో

6లో ▶

### నా సవాల్‌కు

# సిద్ధమా.?

- 6 గ్యారంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుండి తప్పుకుంటా
- నిరూపించకపోతే కాంగ్రెస్ అభ్యర్థులంతా పోటీ నుండి తప్పుకుంటారా?
- అవసరమైతే కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు సిద్ధం
- బీజేపీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ సవాల్



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) రుణమాఫీపై సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల తీరుపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విరుచుకుపడ్డారు. 6 గ్యారంటీల

6లో ▶

### ఉడుకుతున్న

# తెలంగాణ

#### - రెడ్, ఆరెంజ్ హెచ్చరికలు జారీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రోజురోజుకూ ఎండలు తీవ్రమవుతున్నాయి. ఏకంగా 8 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు దాటడం గమనార్హం. గత పదేళ్లలో ఏప్రిల్ నెల చివరి వారంలో ఒకేసారి ఇన్ని కేంద్రాల్లో ఈస్థాయి ఎండలు చూడటం ఇదే తొలిసారి అని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, జగిత్యాల, యాదాద్రి, వరంగల్, వనపర్తి జిల్లాల్లో ఎండలు 45 డిగ్రీలు దాటటంతో రెడ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. 25 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. రానున్న ఐదురోజుల పాటు పలు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు బయటకు రావద్దని చెప్పింది. వచ్చే ఐదు రోజుల్లో 2-3 డిగ్రీలు పెరిగే అవకాశాలున్నాయి. మరోవైపు దక్షిణ మధ్యప్రదేశ్ పరిసరాల్లో

6లో ▶

### ఆరెస్సెస్ భావజాలాన్ని అమలు చేయడానికే

# రిజర్వేషన్లు రద్దు

## – రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో నలుమూలలా పర్యటిస్తూ రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా దాడి చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ ఉద్దేశమని స్పష్టం చేశారు. రాజకీయ పరమైన, ఉద్యోగ నియామకాలు, విద్య ఇలా మూడు రకాలుగా రిజర్వేషన్ రాజ్యాంగంలో ఉందన్నారు. విద్య, ఉద్యోగాలలో కాకుండా చట్ట సభల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. 1978లో రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా బీపీ మండల్ నేతృత్వంలో మండల్ కమిషన్ ఏర్పాటు చేసి జనాభా, కులాలను అంచనా వేసిందన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల అమలు నిర్ణయాన్ని వీపీ సింగ్ తీసుకున్నారని గుర్తుచేశారు. 27 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆనాడు ఆరెస్సెస్ వర్గాలు రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ, ఉన్నత వర్గాలకు మద్దతుగా పోరాటం చేశాయన్నారు. చివరికి సుప్రీంకోర్టు ఎస్సీలకు 17, ఎస్టీలకు 7.5 శాతం, ఓబీసీలకు 27 శాతం విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఇస్తూ, వర్టికల్ గా 50 శాతం మించకూడదని తీర్పునిచ్చింది. చట్ట సభల్లో తమకు రిజర్వేషన్ కావాలని ఓబీసీలు పలు మార్లు ప్రస్తావించాయని చెప్పారు.

### జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా.. జనాభా దామాషా ప్రకారం తమకు రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ, ఓబీసీ ప్రతినిధులు కోరినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఉంటే అక్కడ వారికి న్యాయం చేస్తామని, కేంద్రంలో అధికారంలోకి వస్తే పూర్తి స్థాయిలో రిజర్వేషన్లు ఇస్తామని వారికి హామీ ఇచ్చారు. కానీ మోదీ, అమిత్ షాలకు అదానీ, అంబానీ

6లో ▶

## తెలంగాణ సాధించిన వ్యక్తిని, సీఎం రేవంత్ రెడ్డి దూషించవచ్చా.?

- తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా
- రోజుకు పదిసార్లు కరెంట్ పోతుందన్న కేసీఆర్
- కాంగ్రెస్ పార్టీ ఇష్టారీతిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శ




**నాగర్ కర్నూల్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పట్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, తెలంగాణ సాధించిన వ్యక్తిని దూషించవచ్చా? అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా కేసీఆర్ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి వ్యక్తి మళ్లీ దొరకరన్నారు. గురుకులాలను అద్భుతంగా తీర్చిదిద్దిన వ్యక్తి ఆర్ఎస్ అని ప్రశంసించారు. ఇరవై నాలుగు గంటలు విద్యుత్ ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి, మంత్రులు చెబుతున్నారని కానీ రోజుకు పదిసార్లు కరెంట్ పోతుందని విమర్శించారు.

6లో ▶

### జగన్ 85 శాతం

# హామీలు నెరవేర్చలేదు

- <u>నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ప్రజాగళం సభ</u>
- <u>40 ఏళ్లలో తనపై కేసు పెట్టే సాహసం ఎవరూ చేయలేకపోయారని వెల్లడి</u>
- <u>అడ్డం వస్తున్నారని భావిస్తే అడ్డంగా నరికేసే పరిస్థితి రాష్ట్రంలో ఉందని వ్యాఖ్యలు</u>
- <u>గతంలో తాను కానీ, వైఎస్ కానీ నీచానికి దిగలేదని స్పష్టీకరణ</u>



**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. 40 ఏళ్లలో తనపై కేసు పెట్టే సాహసం ఎవరూ చేయలేకపోయారని పేర్కొన్నారు. ఎవరైనా తమకు అడ్డం వస్తున్నారని భావిస్తే వారిని అడ్డంగా నరికేసే పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తోంది, ఇదేం రాజకీయమో తనకు అర్థం కావడంలేదని అన్నారు. "ఇప్పుడు కూడా మాట్లాడుతున్నాడు, మేమంతా శత్రువులం అంట. నీకెవరయ్యా శత్రువులు, నువ్వెక్కడ పుట్టావ్ నేనెక్కడ పుట్టాను నీకు నాకు సంబంధం ఏంటి? మీ నాన్న రాజకీయం చేశాడు, నేనూ రాజకీయం చేశాను, ఒకప్పుడు మేం మిత్రులం. రాజకీయపరంగా రెండు వేర్వేరు పార్టీల్లో ఉండడం వల్ల పోరాడాం. ఎంత పోరాడినా ఏ సమయంలోనూ నీచానికి దిగలేదు, ఒకరినొకరు గౌరవించుకున్నాం. అది రాజకీయం తప్ప వ్యక్తిగతం కాదు

6లో ▶

### దక్షిణాది రాష్ట్రాలకు

# బెంగుళూరు గతే

## <u>– వెల్లండించిన సెంట్రల్ వాటర్ కమిషన్</u>



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఏ జీవికైనా బ్రతకడానికి నీరు అనేది అత్యవసరం. అలాంటిది నీరు లేకపోతే మనుషులతోపాటు జంతువులు కూడా అల్లాడిపోతూ ఉంటారు. ఇక ఎండా కాలంలో అయితే నీటి అవసరం గురించి చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఈ ఎండాకాలంలోనే భూగర్భ నీటి మట్టాలు తగ్గిపోయి నీటి కొరత ఏర్పడుతూ ఉంటుంది.

6లో ▶

# షాద్నగర్ నియోజకవర్గం లో డీకే అరుణ ఎన్నికల ప్రచారం

**- మాహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో జోరందుకున్న ఎన్నికల ప్రచారం**

**- ప్రచారంలో ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్న డీకే అరుణ**





**షాద్నగర్ (ప్రశ్న న్యూస్)** షాద్ నగర్ పరిధిలోని జిల్లేడు చౌదరిగూడెం మండలం పెద్ద ఎల్కిచర్ల, పద్మారం, చౌదరిగూడెం మండల కేంద్రంలో మహబూబ్నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఎన్నికల ప్రచారం, రోడ్డుషో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆమె వెంట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అందే బాబయ్య, కమ్మరి భూపాల చారి తదితర స్థానిక నేతలు ఉన్నారు. రేవంత్ రెడ్డి చిక్కడు దొరకడు.. అయన సీఎం స్థాయి మరిచిపోయి మాట్లాడుతున్నారనీ కాంగ్రెస్ పార్టీ ప్రజాధరణ కోల్పోయిందనీ ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం విఫలం అయిందని ఆరోపించారు. ఇంకోసారి కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కానీ మోదీ అంటేనే గ్యారంటీ...మేము ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నాం అని అన్నారు. అయోధ్యలో రామ మందిరం కట్టిస్తా అన్నారు కట్టించారనీ, ఆర్టికల్ 370 రద్దు చేసామనీ, సీఏఏ చట్టం అమల్లోకి తెచ్చామని చట్టం సభలలో మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు తెచ్చామనీ, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లు ఇచ్చామనీ, రేషన్ బియ్యం ఇస్తున్నాం అన్నారు. గ్రామాల్లో రోడ్లు వేయిస్తున్నాం, పంచాయతీలకు నిధులస్తున్నాం అన్నారు. 500 ఏళ్లుగా ఎదురు చుసిన రాములవారి మందిరం నిర్మించి ఊరురా అక్షింతలు పంపిన మోడీని మనమంతా ఆశీర్వదించాలని అన్నారు.మోదీ దేశ వ్యాప్తంగా ఇల్లు కట్టించారు.. కానీ గత పాలకులు డబల్ బెడ్ రూమ్స్ పేరుతో మోసం చేసిందని విమర్శించారు. ఇక్కడ అరుణమ్మ గెలిస్తే పెద్ద ఎల్కిచర్ల, చౌదరిగూడెం పరిధిలోలో అర్హులందరికీ ఇల్లు కట్టిస్తా అన్నారు. ఇక్కడ రోడ్లు వేసింది మేము, గ్రామాలకు నిధులు ఇస్తున్నది మోదీ అని పేర్కొన్నారు. పాలమూరులోని షాద్ నగర్ చౌదరి గూడెం కు కేంద్రం నిధులు రావాలంటే ఇక్కడ అరుణమ్మ గెలవాలని అన్నారు. భారత ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేసిన మహా నాయకుడు మోదీ అని మోదీ విజనరి పాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అరుణమ్మకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నారని హైదరాబాద్ కంటోన్మెంట్ లో మహిళా అభ్యర్థి గెలవాలంట.. కానీ మహబూబ్ నగర్ లో అరుణమ్మ గెలవొద్దంట అనే ధోరణి సీఎం రేవంత్ రెడ్డి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఇక్కడ అరుణమ్మ ఎవ్వరికి భయపడదని, నమ్మి గెలిపించండి అభివృద్ధి అంటే ఏంటో నేను చూసుకుంటా అని భరోసా ఇచ్చారు. అరుణమ్మ ప్రచారంలో పాల్గొని మద్దతు తెలిపిన స్థానిక మహిళలు, బీజేపీ శ్రేణులు, పటాకుల మోతలు, జై బీజేపీ నినాదాలతో హోరెత్తిన గ్రామాలు, అడుగడుగునా నిరాజనాలు... జై బీజేపీ నినాదాలతో షాద్ నగర్ పరిధిలో బిజెపి అభ్యర్థి అరుణ ప్రచారం సాగింది. ఈ సందర్భంగా డీకే అరుణ ప్రచార రథం పై ముందుకు సాగుతున్న బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పాలనా తీరును తనదైన శైలిలో ఎండగట్టారు డీకే అరుణ.

# హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

**- ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల( ప్రశ్న న్యూస్)** జిల్లాలో ప్రశాంతంగా హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమకు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో హెూమ్ ఓటింగ్ ద్వారా 233 మంది వృద్ధులు, 51 మంది దివ్యాంగులు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా 744 మంది ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, వీరికి తేదీ మే3 నుండి మే 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తేదీ మే 3 నుండి 6 వ తేదీ వరకు హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల లోనీ గీతా నగర్ ప్రభుత్వ జెడ్పీ హై స్కూల్ లో వేములవాడ లో న్యూ లైబ్రరీ బిల్డింగ్ నందు పోస్టల్ బ్యాలెట్ బూత్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారు 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తీసుకుని వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, హెూమ్ ఓటింగ్ లో గోప్యత ను పాటించాలని నిర్ణీత నమూనా ఫారాలలో సమాచారాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. గౌతమి, అర్.డి. ఓ లు రమేష్, రాజేశ్వర్, డి డబ్ల్యు ఓ లక్ష్మి రాజం, సి.పి. ఓ. శ్రీనివాసా చారి, ప్రభుత్వ టీచర్లు, ఇతర అధకారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి చేద్దాం : షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## షాద్ నగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం




**షాద్నగర్ (ప్రశ్న న్యూస్)** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డిని గెలిపించడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే శంకర్ ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎఐసిసి సెక్రటరీ సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, జెడ్పిటిసి వెంకటరామ్ రెడ్డి, విశాల శ్రావణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పి రఘు సీనియర్ నేత చెంది తిరుపతి రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఏ విధంగా సహకరించారో అదే విధంగా వంశీచంద్ రెడ్డి గెలుపు దిశగా కష్టపడి పని చేయాలని అన్నారు. పార్టీలో చేరేందుకు టిఆర్ఎస్ ఇతర పార్టీల నాయకులు ఆసక్తి చూపుతున్నారని ఈ సందర్భంగా పార్టీలో ఉన్నవారు వాళ్లొద్దు వీళ్లొద్దు అని అనడం భావ్యం కాదని గెలుపే ప్రధానమైన ఈ పరిస్థితుల్లో మనం అందర్నీ వద్దనుకుంటే గెలుపు ఎలా సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే కార్యకర్తలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎక్కువ సామర్థ్యంతో ఎన్నికల్లో దిగితే తప్పకుండా భారీ మెజారిటీ సాధ్యపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. తమకు వ్యక్తిగత విభేదాలు ఉంటే అవి పక్కన పెట్టాలని ప్రస్తుతం పార్టీని బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరిచే విషయంలో అందరూ ఏకతాటిపైకి రావాలని ఎమ్మెల్యే అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు ఉంటాయని ప్రకటించారు. ఎవరి సామర్థ్యం మేరకు వారు పని చేయాలని శంకర్ సూచించారు. మనసులో అనవసరమైన ఆలోచనలు పెట్టుకోకుండా పార్టీలో కొత్తవారికి స్వాగతం పలికేలా ప్రణాళిక రగా పొందించుకోవాలని నచ్చజెచెప్పారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ

గత అసెంబ్లీ ఎన్నికల నుండి పార్లమెంట్ ఎన్నికల దాకా కష్టపడి పనిచేసే కార్యకర్తలకు నాయకులకు అందరికీ రేటింగ్ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు కార్యకర్తలతో తనదైన శైలిలో మాట్లాడుతూ కడుపుబ్బా నవ్వించారు. ప్రతి కార్యకర్త కష్టపడే దిశగా అడుగులు వేయాలని అన్నారు. అందరికీ అండగా ఎమ్మెల్యే శంకర్ ఉన్నారని అన్నారు. తమలో తమకు ఎలాంటి విభేదాలు లేవని అందరం కలిసికట్టుగా ఐక్యతతో పార్టీ కోసం పని చేస్తున్నామని దీనిని కార్యకర్తలు కూడా గుర్తించాలని అన్నారు. పార్టీ గెలుపే తమకు ముఖ్యమని అన్నారు. దానికోసం ఎంత దాకా అయినా వెళ్తామని అన్నారు. ప్రతి కార్యకర్త లాభపడాలంటే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని అన్నారు. కార్యకర్తలు ప్రజలు ఏ కార్యాలయానికి వెళ్లినా తమ పనులు జరిగే విధంగా ఎమ్మెల్యే శంకర్ చూసుకుంటారని ఎవరికీ ఏ చిన్న ఇబ్బంది కలగనివ్వమని ప్రతాప్ రెడ్డి చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వంశీ చంద్ రెడ్డిని గెలిపించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త గుర్తు పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య పురుషోత్తం రెడ్డి సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి పిసిసి సభ్యులు బాబర్ రఘు మాజీ మున్సిపల్ చైర్మన్ విష్ణు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మైనార్టీ నేత ఇబ్రహీం యువనేత అందేమోహన్ రవికుమార్ గుప్తా సయ్యద్ ఖదీర్ లింగారెడ్డిగూడెం అశోక్ గంగ మౌని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును తప్పక వినియోగించు కోవాలని : ఎన్నికల అధికారిణి త్రిపాఠి




**ములుగు.( ప్రశ్న న్యూస్)** కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలు 2024 స్వీప్ కార్యక్రమములో భాగంగా వయోవృద్ధులకు. దివ్యాంగులు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అవగాహన కార్ర్యమము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అనునది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమని, ఓటు హక్కు మన ప్రాథమిక బాధ్యత మరియు విధి అని రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి అంటే ఓటు వేయడం అత్యంత ముఖ్యమని, ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడే ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన దేశం ఒకటని, ఓటును వినియోగించుకోవడం ద్వారానే ప్రజా ప్రభుత్వంలో ప్రజలు భాగస్వాములు అవుతారని, 100% పోలింగ్ జరిగినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యంగా పేర్కొనడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పిడబ్ల్యుడి ఓటర్లు మహిళల కు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, 85 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు హెూం ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు. జిల్లాలో 12 డి ద్వారా దరఖాస్తు చేసు కున్న ఓటరు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డ బ్ల్యా డి ఎస్ నోడల్ అధికారిని, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణ లత లెనినా, స్వీప్ నోడల్ అధికారి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, సిడి పి ఓ మల్లీశ్వరి, స్వాతి, సీనియర్ సిటిజన్స్, దివ్యా%శీ%గులు, తదితరులు పాల్గొన్నారు.

# కంబోడియా దేశంలో చైనీస్ సంబంధించిన కంపెనీలో సైబర్ మోసాలు చెపిస్తున్న ముఠాను పట్టుకున్న సిరిసిల్ల పోలీసులు

**- ఇండియన్ ఎంబసీ ద్వారా కంబోడియా పోలీసుల సహాయంతో సోదాలు చేసి బాధితుడిని కాపాడిన సిరిసిల్ల పోలీసులు**

**- కంబోడియాలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి ఇండియ ఫోన్ నంబర్స్ కి కాల్ చేసి సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముఠా.**

**- దేశవ్యాప్తంగా సుమారు 500 నుండి 600 మంది బాధితులు**



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** చైనీస్ కి చెందిన కంపెనీలో పాస్ పోస్ట్ తీసుకొని సైబర్ నేరాలు చేపిస్తున్నరని, భారతదేశం కి సంబంధించిన 500 నుంచి 600 మంది బాధితులు ఉన్నారని వీరందరి తో కాల్ సెంటర్ లాగా ఏర్పాటు చేసి ఇండియన్ ఫోన్ నంబర్స్ ఇచ్చి లాటరీ ఫ్రాడ్స్, జాబ్ ఫ్రాడ్స్, టాస్క్ లు ఇచ్చి ఈ టాస్క్ లు చేస్తే అధికమొత్తంలో డబ్బులు వస్తాయని సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముఠా.సిరిసిల్ల పట్టణం పెద్దూర్ గ్రామానికి చెందిన అతికం లక్ష్మీ అనే మహిళ వచ్చి నా కొడుకు అతికం శివ ప్రసాద్ జగిత్యాల జిల్లా కోడిమ్యాల గ్రామానికి చెందిన కంచర్ల సాయి ప్రసాద్ అనే ఏజెంట్ కి 1,40,000/- రూపాయలు ఇచ్చి కాంబోడియా దేశానికి వెళ్లడు అని చెప్పగా, శివ ప్రసాద్ మొబైల్ నెంబర్ తీసుకొని వాట్సప్ ద్వారా వివరాలు తెలియజేశాడు.సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి కంబోడియాలో ఉన్న ఇండియన్ ఏంబాసి అధికారులతో మాట్లాడి బాధితుని యొక్క డీటెయిల్స్ షేర్ చేయాగా అక్కడి లోకల్ పోలీస్ ల సహాయంతో రేస్కు చేసి శివ ప్రసాద్ ను కాపాడడం జరిగిందని, శివ ప్రసాద్ రెండు రోజుల లోపు ఇండియాకు చేరుకుంటారని, అదేవిధంగా అక్కడ ఉన్న బాధితులని కాపాడి ఇండియా కి పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

జగిత్యాల జిల్లాకు చెందిన కంచర్ల సాయి ప్రసాద్ పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విచారించగా 10,000 రూపాయలు కమిషన్ తీసుకొని లక్నో కి చెందిన సదాకత్ అనే వ్యక్తి కి పంపగా ప్రస్తుతం మాల్దీవ్స్ లో ఉంటున్నడని, అతను 10,000 రూపాయల కమిషన్ తీసుకొని పూణే లో ఉన్న అబిద్ ఆన్సరీ కి పంపగా వీరి వెనుక ఉన్న బీహార్ రాష్టానికి చెందిన ప్రస్తుతం దుబాయ్ లో ఉంటున్న షాదబ్ అనే వ్యక్తికి పంపగా షాదబ్ కంబోడియా దేశానికి పంపుతాడని వీరిలో జగిత్యాల జిల్లాకు చెందిన కంచర్ల సాయి ప్రసాద్ ని ,పూణే లో ఉన్న అబిద్ ఆన్సరీ ని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, మిగతా ఇద్దరిని త్వరలో పట్టుకోవడం జరుగుతున్నారు. సైబర్ సెక్యూరిటీ వారి సహాయంతో ఈ కేసును ఛేదించడం జరుగుతుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉద్యోగ, ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు యువకులు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెన్సీల మాత్రమే ఆశ్రయించాలని ఎస్పీ కోరారు.

### నిందుతుల నిందితుల వివరాలు వెల్లడించిన ఎస్పీ

ఏ1. కంచర్ల సాయి ప్రసాద్ కొడిమ్యాల, జగిత్యాల జిల్లా.
ఏ2 సదాకత్ లక్నో ఉత్తరప్రదేశ్.
ఏ3. అబిద్ అన్సారీ పూణే, మహారాష్ట్ర. ఏ4. షాధాబ్ దుబాయి. నిందుతుని వద్ద నుండి ఆపిల్ మొబైల్ స్వాధీనం.

### మోసపోయిన వారు ఫోన్ కాల్ ద్వారా పిర్యాదు చేయండి

జిల్లాలో ఎవరైతే ఏజెన్సీల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోయారో వారి కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ అధికారి ఫోన్ నెంబర్ 8712656411 కి నేరుగా ఫోన్ కాల్ ద్వారా పిర్యాదు చేస్తే ఆ పిర్యాదు పై తగిన రీతిలో విచారణ జరిపి నేరం రుజువు అయితే సదరు వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ రఘుపతి, టాస్కోర్స్ సి.ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికులుగా పని చెయ్యాలి. ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత.



**ములుగు( ప్రశ్న న్యూస్)** ఈరోజు ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రము లో జరిగిన టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల, సమావేశం వాజేడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణరెడ్డి అద్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితక్క ములుగు జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు , భద్రాచలం నియోజకవర్గ నాయకులు బోదెబోయిన బుచ్చయ్య,మానె రామకృష్ణ, నర్సింహమూర్తి, పోరిక గోవింద్ నాయక్, వాజేడు, వెంకటాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణరెడ్డి, గంప రాంబాబు, దత్తులు రాజు,పాల్గొని మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేస్తూ కవితక్క గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త పని చెయ్యాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సంపాదకీయం

# వలస బాట పడుతున్న విద్యార్థులు

మన యువతకు మన దేశంలోనే ఉద్యోగాలు దొరకకపోవడం వల్లనే కదా విదేశాలకు పరుగులు తీస్తున్నారు. మన పాలకులు మాత్రం ఓట్ల కోసం కోట్లు కోట్లు అప్పులు చేసి ఉచితాలపై రాయితీలపై సబ్సిడీలపై వ్యయం చేస్తున్నారు ఐక్యరాజ్య సమితి ప్రపంచ వలస రిపోర్టు 2022 ప్రకారం 1990 నుండి 2020 వరకు మన దేశం నుంచి 1.80 కోట్ల మంది వలసపోయారు. 2020 నాటికి ఒక్క అమెరికాలోనే 27 లక్షల మంది మనవారు స్థిరపడ్డారు. అమెరికాలో 45 లక్షల మంది, 25 లక్షలు, సౌదీలో 34 లక్షల మంది భారతీయులు స్థిరపడ్డారు, వీరు అధికంగా ఆయిల్ నిక్షేపాలున్న యునైటెడ్ అరబ్ దేశాల్లో పనిచేస్తున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం 3.2 కోట్ల మంది భారతీయులు విదేశాలకు వెళ్లిపోయి ఓవర్సీస్ ఇండియన్స్‌గా ఉన్నారు. ప్రతి సంవత్సరం 25 లక్షల మంది భారతీయులు విదేశాలకు వలస పోతున్నారు ప్రపంచ బ్యాంకు ప్రకారం భారతదేశం జనాభా నిధిని సద్వినియోగం చేసుకోవడం లేదు. పేరుకేమో యంగ్ ఇండియా అయితే, ఈ యంగ్ యువత విదేశాల పాలవుతున్నది. జనాభాలో యువత ఎక్కువగా ఉంటే జనాభా నిధి అని అంటారు. మనదేశంలో చాలామందికి భూమిగానీ, పెట్టుబడులు గానీ, స్థిరాస్తులు గానీ లేవు. 90 శాతం ప్రజలకు వారి శ్రమే వారి జీవనాధారం. అతి తక్కువ ఆదాయాలతో ఉద్యోగ భద్రత లాంటివి లేని అభద్రతాభావంతో బ్రతుకు లాగుతున్న యువత... ఈ దేశంలో మనకు ఏముందిలే, ఎక్కడికో పోయి బ్రతుకుదాములే అనుకుంటూ, ఈ దేశ ఉత్పత్తి ప్రక్రియలో తమను ఉపయోగించుకునే వారే లేరని తీవ్ర నిరాశతో ఉన్నది.2014 ఎన్నికల్లో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాట ఏమైందో గానీ ఉన్న ఉద్యోగాలు పోయాయి. మన దేశ జీడీపీలో కుటుంబాల అప్పులు 2022-2023లో 40 శాతానికి చేరుకున్నది. ప్రజల పొదుపు శాతం మాత్రం ఐదు శాతానికి పడిపోయింది. ఇంత తక్కువ స్థాయిలో పొదుపు ఉండడం గత 47 సంవత్సరాల కాలంలో ఎప్పుడు లేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేస్తున్నది. 2011-12, 2019-20 మధ్య కాలంలో సగటున దేశ ప్రజల పొదుపు జీడీపీలో 7.6 శాతంగా ఉండేది. ప్రజల ఆదాయాలు క్రమంగా తగ్గిపోవడం వలన పెరుగుతున్న వినియోగ వ్యయం ఆదాయాల స్తబ్దత వలన మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలు అంటుతుండడం వలన పేదల వాటా జీడీపీలో క్రమంగా తగ్గిపోతున్నది. ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ వారి ప్రకారం 34 వంతు ప్రజలు పోషక ఆహార లోపంతో ఉన్నందువలన గత్యంతరం లేక మన పాలకులు 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ బియ్యం, 50 కోట్ల మందికి ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాల్సి వస్తోంది. ప్రపంచంలోనే ఇది అతిపెద్ద వలస అని చెప్పాల్సి ఉంటుంది. ఇలాంటప్పుడు దేశ ఆర్థిక అభివృద్ధి ఎలా జరుగుతుంది?సాధారణంగా తమ పిల్లలను బాగా చదివించగలిగితే తమ కుటుంబాలు బాగుపడతాయని తల్లిదండ్రులు భావిస్తారు. అయితే వారి ఆదాయ స్థాయి అంతంత మాత్రమే. అటువంటప్పుడు ప్రభుత్వాలే యువతకు కావలసిన సౌకర్యాలపై అంటే విద్య వైద్యం సాంకేతిక పరిజ్ఞానం తదితర వాటిపై ఖర్చుపెట్టి వీరిని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలి. 2040 నాటికి మన జనాభాలో 59 శాతం మంది యువకులే ఉంటారు. మీరు మన దేశ అభివృద్ధికే కాకుండా ప్రపంచ దేశాల అభివృద్ధికి కూడా తోడ్పడుతూ, ప్రపంచానికే మెరిసే స్టార్స్ లాగా ఉంటారు. అయితే వారికి కావాల్సిన విద్య, వైద్య, ఆహారం తదితర వాటిపై ఖర్చు చేసే వారేరి. ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ 2024 ప్రకారం భారతదేశంలో పని చేసే వయసు వారు (15-59) 2011లో 61 శాతం ఉండగా 2021 నాటికి 64 శాతానికి పెరిగింది. మన యువతలో ప్రతి సంవత్సరం 8 మిలియన్ల మంది ఉద్యోగాల కోసం ఎగబడుతున్నారు. అయితే ఆర్థిక కార్యకలాపాలలో వీరి శాతం 2011లో 52 శాతంగా ఉండగా, 2021 నాటికి 37 శాతానికి పడిపోయింది.

2022 లో నిరుద్యోగ యువత మొత్తం నిరుద్యోగులలో 82.9 శాతం అని ఈ నివేదిక తెలియజేసింది.జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారి శాతం పెరుగుతుంటే యువశక్తి పెరుగుదలకు చిహ్నం.ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని మునుముందు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. మన పాలకులు వ్యవహరించే విధానాల వలన కోట్లకొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు.

దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురవుతోంది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించే అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే, పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువత వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. జనాభా నిధిగా ఉన్న యువతను మన దేశ ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునే విధంగా చేయనిదే ప్రపంచ దేశాలలో మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కావడం అసంభవం.

# శృంగార పప్పులు!

బాదం, జీడిపప్పు, అక్రోట్ల వంటి గింజపప్పులు (నట్స్) చేసే మేలు అంతా ఇంతా కాదు. వీటిని క్రమం తప్పకుండా తినటం వల్ల బరువు అదుపులో ఉండటం దగ్గర్నుంచి ఉత్సాహం, మేధోశక్తి, మూడ్ పుంజుకోవటం వరకూ ఎన్నెన్నో ప్రయోజనాలు కలుగుతున్నట్టు అధ్యయనాలు చెబుతూనే ఉన్నాయి. ఇవి శృంగార జీవితం మెరుగుపడటానికీ తోడ్పడుతున్నట్టు తాజాగా బయటపడింది. రోజుకు 60 గ్రాముల గింజపప్పులు తినేవారిలో శృంగార ఆసక్తి పెరగటంతో పాటు మెరుగైన భావప్రాప్తిని పొందుతుండటం గమనార్హం. తాజా పండ్లు, కూరగాయలు తక్కువగా ఉండే పాశ్చాత్య ఆహార అలవాట్లు గల కొందరిపై పరిశోధకులు ఇటీవల ఒక అధ్యయనం నిర్వహించారు. వీరిలో కొందరికి తమ మామూలు ఆహారం, మరికొందరికి బాదం, అక్రోట్లు, హేజెల్ నట్స్ కూడా తినమని సూచించారు. ఇలా 14 వారాలు చేసిన తర్వాత పరిశీలించగా.. గింజపప్పులు జతచేసినవారిలో శృంగారాసక్తి, భావప్రాప్తి మెరుగుపడినట్టు తేలింది. గింజపప్పుల్లో ప్రొటీన్, పీచు, అత్యవసర విటమిన్లు, ఖనిజాలు దండిగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యం మెరుగుపడటానికి తోడ్పడేవే. వీటిల్లో ఫాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లూ ఉంటాయి. ఇవి స్తంభనలోపం తగ్గటానికే కాకుండా గుండె రక్తనాళ వ్యవస్థకూ మేలు చేస్తుండొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారానికి గింజపప్పులనూ జోడించినట్టయితే అంగ స్తంభన, శృంగారాసక్తి మెరుగయ్యే అవకాశమున్నట్టు అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయని వివరిస్తున్నారు.



# విషకూరగంప!



- కూరగాయలపై హానికర రసాయన అవశేషాలు
- రాజధానిలో అమ్ముతున్నవాటిపై ఉన్నట్లు గుర్తింపు
- జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ నివేదికలో వెల్లడి
- శుభ్రం చేయకుండా తింటే ఆరోగ్యానికి దెబ్బే





**హైదరాబాద్ :** కూరగాయలు నవనవలాడున్నాయని కొని తెచ్చుకుని, సరిగా శుభ్రం చేయకుండా తిన్నారో? అంతే సంగతులు. అవి మీ ఆరోగ్యాన్ని పీల్చిపిప్పిచేయడం ఖాయం. ఎందుకంటే హైదరాబాద్ నగరంలో అమ్ముతున్న పలు రకాల కూరగాయలపై హానికర, నిషేధిత రసాయన అవశేషాలున్నట్లు 'జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ'(ఎన్ఐపీహెచ్ఎం) ప్రయోగశాలల్లో గుర్తించింది. నగరంతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల్లోని మార్కెట్లలో విక్రయించే కూరగాయలను ఈ సంస్థ ప్రతినిధులు నెలకోసారి కొని తీసుకెళ్లి ప్రయోగశాల్లో పరీక్షించారు. వాటిలో నిషేధిత రసాయనాల అవశేషాలు మోతాదుకు మించి ఉన్నట్టు గుర్తించారు. గత ఆరు నెలల కాలంలో నెలవారీ నివేదికల్లో గుర్తించిన 'చేదు నిజాలను' తాజాగా సంస్థ వెల్లడించింది. గత నెలలో హైదరాబాద్‌లోని అల్వాల్, మెహిదీపట్నం రైతుబజార్ల నుంచి సేకరించిన 20 నమూనాల బెండకాయలను శాస్త్రవేత్తలు పరీక్షించారు. 15 నమూనాలపై హానికర రసాయనాలున్నట్లు గుర్తించారు. ఎసిటామిప్రిడ్, ఎసిఫేట్, కార్బండిజమ్, బుప్రోజిన్ రసాయనాలు వీటిపై ఉన్నట్టు తేల్చారు. నాలుగు నమూనాలపై చాలా ఎక్కువ మోతాదులో రసాయన అవశేషాలున్నట్టు గుర్తించి అవాక్కయ్యారు. మన మార్కెట్లలో ఎలాంటి కూరగాయలు లభ్యమవుతున్నాయో చెప్పేందుకు ఇది ఓ ఉదాహరణ మాత్రమే. పంటకు తెగులు సోకిన పక్షంలో దాని నియంత్రణకు ఏ మందును, ఎంత మోతాదులో పిచికారీ చేయాలనే అంశంలో నిర్ణీత ప్రమాణాలున్నా వాటిని ఎవరూ పాటించడం లేదు. ఆయా మందుల ప్యాకెట్లపై ఉండే వివరాలను రైతులు చదవడం లేదు. పురుగుమందుల దుకాణాల వ్యాపారులు, తమకు ఎక్కువ కమీషన్ వచ్చే.. అనుమతి లేని అత్యంత విషపూరిత రసాయన మందులను రైతులకు సిఫార్సు చేస్తున్నారు. రైతులూ వాటిని విచ్చలవిడిగా పంటలపై పిచికారీ చేస్తున్నారు. ఆయా ఉత్పత్తులను తిన్న మనుషుల కడుపులోకి నేరుగా ఆయా రసాయనాలు వెళ్తున్నాయి. ఈ కారణంగా కడుపు మంట, కడుపులో పేగులకు పుండ్లు, క్యాన్సర్ వంటి అనేక రోగాల పాలవుతున్నారు. "ఉదాహరణకు అల్వాల్ మార్కెట్‌లో కొన్న బెండకాయల నమూనాలపై 'ఎసిటామిప్రిడ్' అవశేషాలు కిలోపై 0.11 నుంచి 0.14 మిల్లీగ్రాములున్నట్లు గుర్తించాం. ఈ మందు 0.1 మిల్లీగ్రాముకు మించి ఉండరాదని 'భారత ఆహార భద్రత ప్రమాణాల మండలి'(ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. మెహిదీపట్నంలోని బెండకాయలపై బుప్రోజిన్ రసాయనం 0.3 మి.గ్రాములుంది. ఇది ఇక 0.1 మి.గ్రా.కు మించి ఉండరాదు" అని శాస్త్రవేత్తలు 'ఈనాడు'తో పేర్కొన్నారు.

**నిషేధిత మందుల వినియోగం :** బెండ మొక్కకు తెలుగు సోకినా ఎసిఫేట్, కార్బండిజమ్ రసాయన మందులను పిచికారీ చేయడానికి వీలు లేదు. దీనిని చల్లమని వ్యవసాయ శాస్త్రవేత్తలు సిఫార్సు చేయలేదు. అల్వాల్ కూరగాయల మార్కెట్‌లో కొన్న బెండకాయలపై ఎసిఫేట్ అవశేషాలు మెండుగా ఉన్నాయి. అల్వాల్‌లో కొన్న బెండకాయలపై కిలోకు గరిష్ఠంగా 0.13 మిల్లీగ్రాముల వరకూ ఆ రసాయన మందు ఆనవాళ్లు ఉన్నట్టు ప్రయోగశాలలో గుర్తించారు. లి మెహిదీపట్నంలో కొన్న ఒక నమూనాలోని బెండకాయలపై అనుమతిలేని ఎసిఫేట్, కార్బండిజమ్ రసాయన మందులు రెండూ ఉన్నట్టు వెల్లడైంది. కీరదోస కాయల్లో నిషేధిత, అత్యంత విషపూరితమైన మెటాలక్సిల్, క్లోరిఫైరీఫాస్, కార్బొఫ్యూరాన్ రసాయనాలు ఉపయోగిస్తున్నారు. శంషాబాద్, మెహిదీపట్నం మార్కెట్లలో సేకరించిన నమూనాల్లో వాటి అవశేషాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. కిలో కీరదోసపై గరిష్ఠంగా 7 నుంచి 8 మిల్లీగ్రాముల నిషేధిత రసాయనాలున్నట్టు తేల్చారు.

### కూరగాయలపై ఉన్న రసాయన అవశేషాలు

| మార్కెట్ పేరు | కూరగాయ | రసాయనం | పిచికారీకి అనుమతి ఉందా | ఎంత ఉంది (కిలోకు మి.గ్రా.లలో) |
|---|---|---|---|---|
| శంషాబాద్ | క్యాబేజీ | అలక్లోర్ | లేదు | 0.21 |
| " | టమాటా | బ్యూటాక్లోర్ | లేదు | 0.06 |
| " | టమాటా | ఇండోక్సాకర్బ్ | ఉంది | 0.02 |
| " | కీరదోస | క్లోరిపైరిఫాస్ | లేదు | 0.05 |
| మెహిదీపట్నం | కీరదోస | కార్బోఫ్యూరాన్ | లేదు | 0.08 |
| " | బెండకాయ | కార్బండిజమ్ | లేదు | 0.06 |
| " | " | ఎసిఫేట్ | లేదు | 0.05 |
| అల్వాల్ | " | ఎసిటమిప్రిడ్ | ఉంది | 0.14 |



**తింటే టమా'రా'!** ప్రజలంతా ఎక్కువగా, అన్ని రకాల కూరల్లో వినియోగించే టమాటాలపైనా రసాయనాల అవశేషాలు అధికంగా ఉంటున్నాయి. టమాటా పైరుపై 'బ్యూటాక్లోర్' రసాయన మందును చల్లడం నిషిద్ధం. శంషాబాద్‌లో కొన్న టమాటాలపై కిలోకు 0.6 మి.గ్రా.ల వరకూ ఆ రసాయనం ఉంది. క్యాబేజీ పైరుపై కొన్ని పురుగు మందులు చల్లడానికి వీల్లేదనేది శాస్త్రవేత్తల సిఫార్సు. శంషాబాద్‌లో 20 నమూనాలను పరీక్షిస్తే ఐదింటిపై నిషేధిత 'అలక్లోర్, మెలాథియాన్' అవశేషాలున్నాయి. కిలోకు గరిష్ఠంగా 0.21 మి.గ్రాముల వరకు వాటి ఆనవాళ్లు ఉండటం ప్రమాదకర పరిణామమే.

**ఉప్పు నీటిలో కడగాలి : వ్యవసాయాధికారులు :** పైరుపై పురుగుమందు పిచికారీ చేసిన పక్షంలో 5-7 రోజుల తర్వాతే పంటను కోసి మార్కెట్‌కు తీసుకురావాలి. బెండ, వంగ, సొర, కీరదోస తదితర కూరగాయలపై గాలులు, పురుగుల కారణంగా త్వరగా మచ్చలు ఏర్పడుతున్నాయి. మచ్చలుంటే సరైన ధర లభించదని, ప్రజలు కొనడానికి ముందుకు రారనే ఉద్దేశంతో ఎక్కువమంది రైతులు మందు చల్లిన మరుసటి రోజే కోసి మార్కెట్‌కు తెస్తున్నారు. కూరగాయలపై రసాయన అవశేషాలు ఎక్కువగా ఉండటానికి ఇదీ ఒక కారణం. కూరగాయలు వండేందుకు 15 నిమిషాలు ముందు గోరు వెచ్చని వేడినీటిలో ఉప్పు వేసి నానబెట్టాలి. రుద్ది కడిగిన తరవాతే వండుకోవాలి. శుభ్రం చేయకుండా తింటే ఆరోగ్యానికి హానికరమే.



# గణనాథునికి ఘనంగా పూజలు

## సంకటహర చతుర్థి దీక్ష ఎంతో పవిత్రమైనది



**మంథని( ప్రశ్న న్యూస్ )** గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. అలాగే దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. ప్రతి మనిషి తన దైె జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని శనివారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున రాత్రి 9 గంటల 58 నిమిషములకు చంద్రోదయం అనంతరం స్వామివారి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయస్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రులవుతారు అని శాస్త్రాల్లో చెప్పబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# మంథని మండలంలోని కాకర్ల పల్లె మైదుపల్లి గ్రామాల ప్రజలతో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలతో మండల ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య




**మంథని( ప్రశ్నన్యూస్ )** పెద్దపెల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాలతో బి.ఆర్.ఎస్.పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపుకోసం వారితో నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో అనాడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీల కోసం కొన్ని ప్రత్యేకమైన నియోజకవర్గ రిజర్వేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగానే పెద్దపల్లి పార్లమెంట్ కూడా ఎస్సీలకు కేటాయించారు. ఆనాటినుండి వెంకటస్వామి కుటుంబం రిజర్వేషన్ అనుభవిస్తూ ఒక్కొకరుగా వారి కుటుంబం లో ఇప్పుడు వారి మనవడు గడ్డం వంశీకృష్ణ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చి వారి కంపెనీలు ఆస్తులు కూడబెట్టుకునే పనిలో వారు ఉంటూ వారి కంపెనీలను పక్క రాష్ట్రాల్లో పెట్టి ఆయా రాష్ట్రాలకు ఉపాధి కలిపిస్తున్నారే తప్ప మన పార్లమెంటు లో వారి కంపెనీలు లేవు మన పార్లమెంటు లోని పేదవారికి ఉద్యోగాలు లేవు మనల్ని ప్రతిసారి మోసంచేసి గెలిచి వారి కంపెనీలను వారి ఆస్తులను కాపాడుకునే పనిలో ఉంటున్నారని కొప్పుల ఈశ్వర్ కార్మికునిగా పనిచేసి అంచెలంచలుగా కష్టపడి ప్రజల సేవకోసం పనిచేసే ఆలోచనతో ముందుకొచ్చిన వ్యక్తి అని అన్నారు. కోటల్లో ఉన్న వంశీకృష్ణ గెలిస్తే విమానం లో తిరుగుతాడే తప్ప మనవైపు చూడడు. అదే కష్టం తెలిసిన వ్యక్తి కొప్పుల ఈశ్వర్ గెలిస్తే మనలో ఒకడిలా మనల కలుపుకపోయి మనకోసం మన కష్టసుఖాల్లో ఉండే మనిషి గనుక కొప్పుల ఈశ్వర్ గెలిపించుకోవాలని ప్రజలకు తెలుపడం జరిగింద. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య గ. బీసీ సెల్ మండల అధ్యక్షులు పేట్టెం రామస్వామి .ఎంపీటీసీలు చెరుకు తోట ఓదెలు . మిరాల ప్రసాద్ రావు మాజీ సర్పంచ్ కన్నవేణి శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ 24 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎమ్మెల్సీ లు షేరీ సుభాష్ రెడ్డి,యాదవ రెడ్డి,పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శమన్నరు “ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది అన్నారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేశాం తెలిపారు.. కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసింది అన్నారు.. రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కేసిఆర్ నాయకత్వంలోనే అన్ని రంగాల్లో రాష్ట్రం దూసుకెళ్లింది అన్నారు. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించి ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీ నిలిచింది అన్నారు.రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా పార్టీ విస్తరించింది స్పష్టం చేశారు.ఉద్యమ సమయంలో కించపరిచిన. మేము ఏనాడు కుంగిపోలేదు అన్నారు. అధికారం కోల్పోయిన ఇప్పుడూ అదే ధైర్యంతో ముందుకు వెళుతం అన్నారు. బీఆర్ఎస్ జెండా మోసుతున్న కార్యకర్తలకు పాధాభివందనం అన్నారు అమరవీరుల త్యాగం మరువలేనిది. వారి ఆకాంక్షల సాధనే ధ్యేయంగా బీఆర్ఎస్ ముందుకెళ్తుంది” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మెదక్, హవేలి ఘనపూర్, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి పట్లోరి.రాజు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎం లావణ్య రెడ్డి, ,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , కౌన్సిలర్లు కృష్ణ రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు, జయరాజ్, కిషోర్, బట్టి లలిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, నాయకులు కృష్ణ గౌడ్,సోములు, కిష్టయ్య, కిషన్, మాయ, మల్లేశం, చంద్రకళ రవి, శ్రీకాంత్, జుబేర్,శంకర్, బాలరాజు, గట్టేష్, నగేష్,శ్రీనివాస్, జగదీష్, కిరణ్, మండలాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ లోనీ శిల్పారామంలో యంపీ థియేటర్ ప్రముఖ భరతనాట్య గురువర్యులు సంతోష్ కుమార్ తమంగ్ మొట్టమొదటి త్యాగరాజ మ్యూజిక్ అండ్ డాన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గ భరతనాట్య గురువుగా హైదరాబాద్ లో భారతనాట్యాభి వృద్ధికి ఎంతో సేవ చేసిన కీర్తి శేషులు విద్వాన్ టీ కే నారాయణ్ శత జయంతి వేడుకలు సంస్థ పన్నెండోవ వార్షికోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. పుష్పాంజలి, జతిస్వరం, అలరిపు, శబ్దం, పదవర్ణం, శివస్తుతి ,కృతి, కీర్తనం, త్యాగరాజ కృతి ,మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శిష్య ప్రశిష్యులు అందరు గురువర్యులు టీ కే నారాయణ్ ఫోటోకి పుష్పాలతో నృత్యార్చన చేసారు. ప్రముఖ గురువులు డాక్టర్ యశోద ఠాకూర్, డాక్టర్ విజయ్ పథలోత్ అన్నారావు ముఖ్య అతిధులుగా విచ్చేసి శతజయంతి వేడుకలో పాల్గొన్నారు. రిథిమా, అస్మిత, సోమా, ఉర్విజ, మాన్వి, నిర్విజ్ఞా, పార్వతి, శాన్వి, సహస్ర, హారిణి, భవ్య, మౌనిక, అనన్య జననిశ్రీ, హర్షిత, ఇషితా, సుషుమ్న, అంకిత, భవ్య, స్వాతిక, వీరింద, శరణ్య, యోహాన, స్తుతి, ఐశ్వర్య, పియుషి ,రుచిత మొదలైన వారు ప్రదర్శించి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ప్రచారంలో దూసుకుపోతున్న పెద్దపల్లి లోకసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ



**మంథని (ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి లోకసభ బరిలో కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడి బిజెపి, బి ఆర్ ఎస్,పార్టీల బరిలో ఉన్న అభ్యర్థులకు ప్రచారంలో ముచ్చెమటలు పట్టిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ. పెద్దపల్లి లోకసభ స్థానంలో ఏడు ఎమ్మెల్యే సెగ్మెంట్లలో కాంగ్రెస్ ప్రభంజనం ప్రజర్విల్లిన స్థానాలలో బిజెపి, బి ఆర్ ఎస్ , పార్టీల అభ్యర్థులు ఏ విధంగా గెలుస్తారోని ప్రజలకు అర్థం కావడం లేదు. ఈ ప్రచార జోరుకు బి ఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకుల గెలుపు పై డోలాయ మానములో పడిపోయన ప్రతిపక్ష పార్టీలు. నాయకులలో సమన్వయ లోపం కొట్ట వచ్చినట్లుగా కనబడుతుంది ఎలక్షన్ సమయం దగ్గర పడుతున్న కొద్ది గడ్డం వంశీ ప్రచారం హెూరెత్తిన క్రమంలో ప్రతిపక్ష పార్టీల నాయకులలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లె అవకాశం మెండుగా కనబడుతుంది. ఈ పరిణామాలు అన్నీ కూడా అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారనున్నాయి. లోకసభ స్థానం బరిలో ఉన్న అభ్యర్థుల కంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువకుడు అని చెప్పి టిక్కెట్ ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్దపెల్లి ఓటర్ ప్రజలకు పిలుపునిచ్చాడు.

# మల్కాజ్‌గిరి ఎంపీగా నన్ను గెలిపించండి

- మల్కాజ్‌గిరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నా
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి
- నిజాంపేట్‌లో పట్నం సునీత మహేందర్‌రెడ్డి భారీ ప్రచార ర్యాలీ



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** మల్కాజ్‌గిరి ఎంపీగా ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం పాటుపడతానని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లను కోరారు. శనివారం నిజాంపేట్లోని సప్తపది ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా నిజాంపేట్ ఎంట్రన్స్ కమాన్ నుండి సప్తపది ఫంక్షన్ హాల్ వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ బైక్ ర్యాలీ ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం సప్తపది హాల్‌లో సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోలింగ్‌కు మరికొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, కావున నియోజకవర్గ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేసిందని, ఎలక్షన్ కోడ్ కారణంగా మిగతా రెండు గ్యారెంటీలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి సూచించారు. పదేళ్ల మోడీ పాలనలో ధరల పెరుగుదల, ప్రజా వ్యతిరేక విధానాలతో దేశ ప్రజలందరూ విసిగి పోయారని, దేశవ్యాప్తంగా మార్పు కోరుకుంటున్నారని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని, రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని ఆమె పేర్కొన్నారు. గతంలో తాను రంగారెడ్డి జిల్లా జడ్పి ఛైర్మన్గా ఉన్నప్పుడు ఈ ప్రాంత అభివృద్ధికి కూడా నిధులు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు తనను ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఇంకా అతిథులుగా నిజాంపేట్ మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు నిజాంపేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పట్నం సునీత రెడ్డి గెలుపుకు కార్యకర్తలందరూ కలిసి పనిచేయాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు అందరూ కలిసి కట్టుగా పనిచేసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం నిజాంపేట్‌లోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీ స్కీంలతో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మడం లేదని, మల్కాజ్‌గిరి మరింత అభివృద్ధి చెందాలంటే పట్నం సునీతరెడ్డిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు. అంతకు ముందు నిజాంపేట్ ఎంట్రన్స్ కమాన్ నుండి సప్తపది ఫంక్షన్ హాల్ వరకు ఎంపీ అభ్యర్థి సునీతరెడ్డి కాంగ్రెస్‌శ్రేణులతో కలిసి భారీగా ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ కమిషనర్ పై ఆరోపణలు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీ నిర్మాణంలో అత్యధిక పేదరికంతో బాధపడుతున్న ప్రజలకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గృహ వసతి కొరకు ప్లాట్లను కేటాయిస్తే కొంతమంది భూ బకాసురులు ప్లాట్ పేపర్ లేకుండానే భూమిని కబ్జా చేసుకున్నారు, ప్లాట్ల పట్టాలున్న పట్టాదారులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితుల్లో ప్లాట్లు ఉన్న పేద ప్రజలు వాపోతున్నారు. అట్టి ప్లాట్లపై కొంతమంది కౌన్సిలర్లు కుమ్మక్కై మంథని మున్సిపల్ కమిషనర్ కు వత్తాసు పలుకుతున్నారు. ఇట్టి పేద ప్రజల పట్టాల రక్షణకు ఎవరు బాధ్యులు? ఈ ప్లాట్ల భూదందా అరికట్టడానికి నాయకులే కరువయ్యారు. ఈ విషయంపై మంత్రి స్పందించి పేద ప్రజలకు న్యాయం చేకూరే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా పేద ప్రజలు కోరుతున్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్ కుంట నవీన్ రెడ్డి



**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** షాద్నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలో తిరుమన్ దేవుని పల్లి (తంగేళ్లపల్లి) గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ యువ నేత ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్.నవీన్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆధ్యాత్మిక చింతనతో గ్రామస్తులు కలిసికట్టుగా దైవాత్మక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని. భగవన్నామస్మరణతో మానసికంగా ఎంతో సంతోషంగా ఉంటుందని, ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు రామకృష్ణ,తదితరులు స్థానికులు ఆయనను శాలువాతో సన్మానించారు.

# బెస్తగూడెం లో రక్తదాన శిబిరం



**ములుగు. (ప్రశ్న న్యూస్)** వెంకటాపురం.మండలంలో బెస్తాగూడెం.వాడగూడెం గ్రామంలొ ఎంపీపీస్ స్కూల్ దగ్గర బెస్తగూడెం యూత్ అభినయ్ చేయూత ఫౌండేషన్ వారిని కలిసి గ్రామంలో రక్తదాన శిబిరం ఎటునాగం ప్రభుత్వ ఆసుపత్రి వారితో మాట్లాడి రక్తదాన ప్రారంభించి ఏటూర్ నాగారంలో. ఉన్న ప్రభుత్వాసుపత్రికి 11 యూనిట్ల.బ్లడ్. ను అప్పగించారు.వారికి. చేయూత ఫౌండేషన్ వారి తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడం సాయి ప్రకాష్,జనగం ప్రభాకర్ , వాడుగూడెం యూత్ అభినయ్ పవన్ సంతోష్ అనిల్ వెంకటేష్ ప్రశాంత్ నవీన్ రాజేష్, ఎటునగరం ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ మల్లీకాంబ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ గెలుపు ఖాయం

**రంగారెడ్డి** చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్‌పై బిజెపి జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మహేశ్వరం నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, గాయత్రి నగర్, లెనిన్ నగర్, బడంగ్ పేట్ లోని పలు ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేసేందుకు యావత్ భారతదేశం ఎదురు చూస్తుందని అన్నారు. దేశ అభివృద్ధి కోసం కుటుంబాన్ని కూడా త్యాగం చేసి శ్రమిస్తున్న నరేంద్ర మోడీకి చేవెళ్ల ప్రజలంతా అండగా నిలవాలని ఆయన కోరారు. దేశ ఐక్యత, ప్రపంచశాంతి కోసం నరేంద్ర మోడీ నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. భారతీయ జనతా పార్టీని ఓడించలేక ప్రతిపక్షాలన్నీ ఏకమయ్యాయని అయినప్పటికీ నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావడం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. విప్లవాత్మక నిర్ణయాలతో నరేంద్ర మోడీ దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేశారని, ఆయన చిత్తశుద్ధి అంకితభావం కారణంగానే ఇవాళ భారతదేశ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. గ్యారెంటీ ల పేరు చెప్పి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని, సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించడం ద్వారా ప్రజలంతా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రజా ఆశీర్వాద యాత్రలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

## దివంగత సాయన్నను అవమానించిన కేసీఆర్

**సికింద్రాబాద్** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దివంగత ఎమ్మెల్యే సాయన్న కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరపకపోవడం దళిత ఎమ్మెల్యేను అవమానించడమే అని కంటోన్మెంట్ భాజపా అభ్యర్థి వంశీశ తిలక్ అన్నారు..దివంగత ఎమ్మెల్యే సాయన్న పట్ల కెసిఆర్ కు సానుభూతి లేనప్పుడు ఆయన కుటుంబాన్ని సభ్యులపై కంటోన్మెంట్ ప్రజలు సానుభూతి చూపాల్సిన అవసరం లేదని కంటోన్మెంట్ భాజపా అభ్యర్థి వంశా తిలక్ అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మూడవ వార్డులోని కేకే నగర్ లో భాజపా కార్నర్ మీటింగ్ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ లో భాజాపాకు ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్టే అని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు కంటోన్మెంట్లో తాగునీటి సమస్యను పట్టించుకున్న పాపను పోలేదని అన్నారు. కాంగ్రెస్ బారాస నాయకులు చెబుతున్న మాటలను నమ్మి కంటోన్మెంట్ ప్రజలు మోసపోవద్దని ఆయన సూచించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## చంద్రగిరిని రణరంగంగా మార్చవద్దు

**చంద్రగిరి** ఆధ్యాత్మిక వాతావరణం కలిగిన చంద్రగిరిని.. రణరంగంగా మార్చవద్దని తుడా ఛైర్మెన్, చంద్రగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రతిపక్ష నేతకు హితవు పలికారు. తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద నామినేషన్ కోసం వచ్చిన తన తండ్రి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వాహనంపై దాడి చేయడాన్ని ఖండించారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించి చేసిన దాడులను ఎన్నికల కమిషన్ సీరియస్ గా తీసుకుని చర్యలు చేపట్టి, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తిరుచానూరు కేంద్రంగా నామినేషన్ లో జరిగిన సంఘటనను నిరసిస్తూ భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైసిపి నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చంద్రగిరిలో చిత్తూరు సంస్కృతి వద్దు, చిత్తూరు దౌర్జన్యాలు.. చంద్రగిరిలో వద్దు, రౌడీయిజం మాకొద్దు, ఆధ్యాత్మిక క్షేత్రంలో ప్రశాంతత కావాలి.. అంటూ ఓ చేత్తో కొవ్వొత్తి, మరో చేతిలో ప్లకార్డు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ, చంద్రగిరి ప్రజలను చిల్లర రాజకీయాలతో బయపెట్టాలనుకోవడం మూర్ఖత్వం అన్నారు. నా నామినేషన్ ప్రక్రియలో 50 వేల మందికి పైగా ప్రజలు తరలిరావడంతో ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దిగజారుడు రాజకీయానికి పాల్పడ్డారని ఆరోపించారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వాహనంపై దాడి చేసి తద్వారా పార్టీ కేడర్ ను నీరుగార్చే ప్రయత్నం ఫలించదని సూచించారు. చిత్తూరు నుంచి వచ్చిన అల్లరిమూకలు మాత్రమే దాడికి తెగబడ్డారని తెలిపారు. ఎమ్మెల్యేకు రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు అధికారులు ఎలా రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. ఇందులో పోలీసు అధికారుల నిర్లక్ష్యం ఉందని దీనిపై ఎన్నికల కమిషన్ ఫిర్యాదు చేసినట్టు తెలిపారు మోహిత్ రెడ్డి.

## నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**నెల్లూరు** నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంకొండాపురంమండలంకొమ్మి ,రామంజపురం, సత్యవోలు,బీమవరపాడు గ్రామం లో టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటికి ఇంటికి తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఎంపీ అభ్యర్థిగా భీమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇస్తే ఉదయగిరి అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి వ్యవసాయ ఆధారిత ప్రాంతమని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు కృషి చేస్తానన్నారు. గ్రామాలకు అడుగుపెడుతున్న కాకర్లకు ప్రజలు జననిరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ రైడ్

**చీరాల** బాపట్ల జిల్లా చీరాల లో పండ్ల దుకాణాలపై ఆహారభద్రత అధికారులు దాడులు నిర్వహించారు. అదే సమయంలో ఓ పండ్ల దుకాణం లో అరటి పండ్లు త్వరగా పండటానికి వ్యాపారులు ఇథోఫిన్ అనే రసయానాన్ని స్ప్రే చేయడాన్ని గమనించారు. అయితే పండ్లను సహజ సిద్ధంగా సాంబ్రాణి వేసి గాలి ఆడని ప్రదేశంలో నిల్వ వుంచి మాత్రమే మగ్గపెట్టాలని.. ఈ విధంగా రసాయానాలతో మగ్గ పెడితే ప్రజల ఆరోగ్యానికి హానికరమని అధికారులు తెలిపారు. రసాయనాలు చల్లిన అరటి పండ్లను శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించి పరీక్షించిన అనంతరం చర్యలు తీసుకుంటామని జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రభాకర్ రావు తెలిపారు. ఏవైన పండ్ల పై ఈవిధంగా రసాయనాలు చల్లితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలానే రసాయనాలు చల్లిన పండ్లను సీజ్ చేస్తామని ప్రభాకర్ రావు హెచ్చరించారు.

## టీడీపీ ప్రచార రథానికి నిప్పు

**పీలేరు** టీడీపీ ప్రచార రథానికి వైసీపీ మూకలు నిప్పు పెట్టారు. గత రెండురోజులుగా కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి తనూజా రెడ్డి వాల్మీకి పురంలో ప్రచారం చేస్తున్నారు. వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ అల్లరి మూకలు టీడీపీ ప్రచార రథాన్ని నిప్పు పెట్టారని టీడీపీ నేతలు అరోపించారు. ముఖాలకు మాస్క్ ధరించిన మూకలు నిప్పంటించారు. వాల్మీకి పురం మండలంలోని విఠలం ప్రధాన రహదారిలో ఘటన జరిగింది. మండిపడ్డ టీడీపీ నేతలు, ఎమ్మెల్లే చింతల కనుసన్నల్లో ఘటన జరిగినట్లు ఆరోపిస్తున్నారు.

## తనుజా రెడ్డి బైఠాయింపు

**పిలేరు** సంఘటన స్థలానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి భార్య నల్లారి తనుజా రెడ్డి చేరుకున్నారు. నల్లారి తనుజారెడ్డి రోడ్డుపై బైఠాయించడంతో ఘటన స్థలానికి పోలీస్ సిబ్బంది కూడా చేరుకున్నారు.

తనుజ రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డుపై బైఠాయించారు. వాల్మీకిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి శేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి సాయంత్రం లోపల సంఘటనకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేస్తానని తెలపడంతో తనుజా రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు వెనుతిరిగారు.

## వరుణ్ తేజ్‌కి ఘన స్వాగతం

**పిఠాపుం** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పోటీ చేస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో ప్రచారం నిమిత్తం విచ్చేసిన ప్రముఖ సినీ హీరో, మెగా ప్రిన్స్ కొణిదెల వరుణ్ తేజ రికి శనివారం రాజమండ్రి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. చిరంజీవి యువత అభిమాన సంఘాల నాయకులు ధర్మేంద్ర, బాబీ ఏడిద నేతృత్వంలో అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు. వరుణ్ తేజ్ గొల్లప్రోలు రూరల్ మండలం తాటిపర్తిలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రచారం మొదలు పెట్టి వన్నెపూడి మీదుగా కొడవలి, చందుర్తి మీదుగా దుర్గాడ చేరుకున్నారు.

పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో

# పాల్గొన్న మంత్రులు

**భద్రాద్రి కొత్తగూడెం :** దమ్మపేట మండలం వడ్లగూడెం దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో ఖమ్మం పార్లమెంట్ స్థానం విజయం కాంక్షిస్తూ రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశంలో మంత్రులు ఎంపీ అభ్యర్థి పాల్గొన్నారు. కాళేశ్వరం, ధరణి లొసుగులు, ప్రశ్నా పత్రాల లీకేజి సహా ఎన్నో అక్రమాలు ఃఖీూ హయాంలో జరిగాయని రామసహాయం అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ అరాచక పాలన నచ్చకే రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని,కేసీఆర్ కి ముఖ్యమంత్రి గా వున్నప్పుడు రైతు కష్టాలు కనపడలేదని ఇప్పుడు మాత్రం రైతుల కష్టాలు కనిపిస్తున్నాయా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దోచుకున్న కోట్లు దాచుకోవడానికే దొంగ దీక్షలు,దొంగ పర్యటనలు చేస్తున్నారన్నారు. దేశంలోనే తెలంగాణ ని మోడల్ గా నిలబెడతామని మంత్రి పొంగులేటి అన్నారు.

రామసహాయం రఘురామరెడ్డి సుదీర్ఘ రాజకీయ నేపద్యమున్న వ్యక్తి అని, కులాల మధ్య చిచ్చు పెట్టే పార్టీ బీజేపీ అని, మొది సాక్షాత్తు రాముణ్ణే బ్యాలెట్ బాక్స్ దగ్గరకి తెచ్చారని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కేసీఆర్ ఓడిపోయి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని, కేసీఆర్ చవకబారు మాటలు మాట్లాడవద్దని, మాజీ ముఖ్యమంత్రిగా హోదా కాపాడుకోవాలన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి రామసహాయం రఘురామరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

## గంజాయి, కల్తీకల్లును సమూలంగా నిర్మూలిద్దాము

**నిర్మల్** గంజాయి, కల్తీకల్లును సమూలంగా నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని వైయస్సార్ నగర్ కాలనీలో నిర్వహించిన పోలీసు కమ్యూనిటీ అండ్ కాంట్రాక్టు ప్రోగ్రాంలో వారు పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనను కలిగి ఉండాలన్నారు. వైఎస్ఆర్ కాలనీలో అధికంగా యువత గంజాయిని సేవిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని దీనీ వల్ల కాలనీకే చెడ్డపేరు వస్తుందన్నారు. దీన్ని సమూలంగా నిర్మూలించాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలలో పాటించాలన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి వాహనాలను నడుపుతున్న పలువురిని సన్మానించారు. అనంతరం కాలనీలో గంజాయి, కల్తీకల్లును నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన పోస్టర్లను విడుదల చేసి వాటిని అతికించారు. సరైన ధ్రువపత్రాలు లేని 97 ద్విచక్ర వాహనాలు,27 ఆటోలు, ఒక కారు, మూడు వేల రూపాయల విలువ గల మద్యంను స్వాధీన పరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిప్పి గంగా రెడ్డితో పాటు సిఐ రూరల్ సీఐ శ్రీనివాస్ పలువురు ఎస్సైలు పోలీసు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## వైసిపి మేనిఫెస్టోలో కొన్ని అంశాలను చేర్చాలని సలహా ఇచ్చిన రిటైర్డ్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ చంద్ర శేఖర్ రెడ్డి

**నంద్యాల** నంద్యాల పట్టణంలోని తన కార్యాలయంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సీఎం జగన్ మోహన్ రెడ్డి విడుదల చేస్తున్న మేనిఫెస్టోలో తను సూచనలు,సలహాలు సిఎం జగన్ మోహన్ రెడ్డి కి నచ్చితే మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. అయిదు ఎకరాల పొలం ఉన్న సన్నకారు రైతులకు రెండు లక్షల వడ్డీ లేని రుణం ఇచ్చి 30 నెలల లోపల చెల్లించే విధముగాను ఉండాలని,కట్టని యెడల వడ్డీతో సహా కట్టేవిధంగా,అలాగే 10 ఎకరాల పొలం ఉన్న రైతులకు రూ.3 లక్షల వడ్డీ లేని రుణమును మంజూరు చేసి,తిరిగి 30 నెలల లోపల ఋణాన్ని కట్టని యెడల వడ్డీతో సహా కట్టవల్సి ఉంటుందని,అదే విదంగా దళితులకు నాల్గవ తరగతి ఉద్యోగస్తులకు,చేతి వృత్తి పనుల వారికి,మహిళలకు రూ.50 వేల ఋణమును మంజూరు చేయాలి.ఆ ఋణమును 20 నెలల లోపల తిరిగి చెల్లించని యెడల వడ్డీతో సహా కట్టవలసి వస్తుంది.కాబట్టి ఈ అంశాలు సిఎం జగన్ మోహన్ రెడ్డికి నచ్చితే నేడు విడుదల చేస్తున్న మేనిఫెస్టోలో ఈ చేర్చాలని కోరారు.

## హస్తంతోనే దేశంలో మార్పు సాధ్యం...

- రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం
- ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్
- బలరాం నాయక్ ని ఆశీర్వదించండి - ఎమ్మెల్యే మురళి నాయక్

**మహబూబాబాద్** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు నెల్లికుదురు మండల మేచరాజుపల్లి గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మరియు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ప్రచారం చేసి హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెల్పిస్తే రాహుల్ గాంధీ గారు ప్రధాని కావడం ఖాయం అని తెలిపారు. అనంతరం 100 రోజుల పని దగ్గర వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది జాతీయ ఉపాధి హామీ కూలీలకు రోజు వారి వేతనం రూ 400 ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా,బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అవనిగడ్డలో జానీ మాస్టర్ ప్రచారం

అవనిగడ్డ

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అవనిగడ్డ అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి మండల బుద్ధ ప్రసాద్ , మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి విజయాలను కాంక్షిస్తూ అవనిగడ్డ పురవీధులలో గాజు గ్లాసు చేత పట్టుకుని ఇరువురి అభ్యర్థుల సింబల్ అయిన గాజు గ్లాస్ ను ప్రజలకు చూపిస్తూ ప్రచారంలో భాగంగా జానీ మాస్టర్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరు నన్ను ఒక బ్రదర్ లాగా ఆదరించారు... ఈరోజు ఇక్కడ నేను ప్రచారం చెయ్యడానికి గల కారణం గతంలో రాజకీయ నాయకులు ఎన్నో హామీలు ఇచ్చి వాటన్నింటినీ తుంగలో తొక్కారు ఆ సమస్యలను పరిస్కరణ కోసం కల్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను ఖచ్చితంగా పరిష్కారం చేసే దిశగా ప్రయత్నం చేస్తాను... పవన్ కళ్యాణ్ ని రాజకీయంగా డైరెక్ట్ గా ఎదుర్కోలేని వాళ్ళు గుర్తులు మార్చి, ఒకేలా పేర్లు పెట్టి రాజకీయాలు చేస్తున్నారు.. కూటమిని ఆదరించండి మన ఊరు బాగుంటుంది... మన ఊరితో పాటుగా రాష్ట్రం, దేశం కూడా సు సంపన్నంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా జానీ మాస్టర్ తో మండలి వెంకట్రామ్ (రాజా) ,గుడివాక శేషుబాబు రాయపూడి వేణుగోపాలరావు , గుడివాక శివరాం ,రావి రత్నగిరి ,కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగుదేశం బిజెపి జనసేన కార్యకర్తలు ,భారీ ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## వరుణ్ తేజ్‌కి ఘన స్వాగతం



**పిఠాపుం** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పోటీ చేస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో ప్రచారం నిమిత్తం విచ్చేసిన ప్రముఖ సినీ హీరో, మెగా ప్రిన్స్ కొణిదెల వరుణ్ తేజ రికి శనివారం రాజమండ్రి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. చిరంజీవి యువత అభిమాన సంఘాల నాయకులు ధర్మేంద్ర, బాబీ ఏడిద నేతృత్వంలో అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు. వరుణ్ తేజ్ గొల్లప్రోలు రూరల్ మండలం తాటిపర్తిలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రచారం మొదలు పెట్టి వన్నెపూడి మీదుగా కొడవలి, చందుర్తి మీదుగా దుర్గాడ చేరుకున్నారు.

# నవరత్నాల ప్లస్ పేరుతో సిద్ధం

**విజయవాడ :** 2019లో ఎన్నికల్లో నవరత్నాల పేరుతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన వైఎస్ఆర్‌సీపీ ఈసారి 2024 ఎన్నికల్లో సామాజిక భద్రత పేరుతో మేనిఫెస్టో విడుదల చేసింది. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జగన్ మోహన్ రెడ్డి మేనిఫెస్టో 2024ను విడుదల చేశారు. గతంలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేశామని ఇప్పుడు మరింతగా ప్రజలకు మేలు చేసేలా మేనిఫెస్టో విడుదల చేసినట్టు జగన్ పేర్కొన్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను చాలా వాటిని వైసీపీ కొనసాగించింది. వాటిని అప్‌డేట్ చేసింది. గతంలో ఇచ్చిన దాని కంటే ఎక్కువ డబ్బులు ఇస్తామని పేర్కొంది. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీకి ఎక్కువ పేరు తీసుకొచ్చిన వాటిపై ఎక్కువ ఫోకస్ చేసిన వైసీపీ... వాటిని పెంచేందుకు మొగ్గ చూపించింది. సంక్షేమంపైనే ఎక్కువ ఫోకస్ చేసిన వైసీపీ... ఈసారి అదే మంత్రాన్ని నమ్ముకుంది. అయితే గత ఐదేళ్లలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చామని చెబుతున్నప్పటికీ కొన్ని వర్గాల్లో అసంతృప్తి ఉన్న విషయాన్ని గుర్తించింది. ముఖ్యంగా యువత, మహిళల కోసం ప్రత్యేక హామీలతో మేనిఫెస్టో రూపొందించారు.

### వైఎస్ఆర్‌సీపీ మేనిఫెస్టో 2024లోని ముఖ్యమైన పథకాలు ఇవే

రెండు విడతల్లో పింఛన్లు 3500లకు పెంచుతామన్న జగన్... అయితే అది ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. ఆఖరి రెండేళ్ల తర్వాత పింఛన్లు పెంచుతామన్నారు. వైఎస్ఆర్ చేయూత కింద లక్ష యాభైవేల రూపాయలు వైఎస్ఆర్ కాపు నేస్తం- రూ. 1.20,000 వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం- రూ. 1,05000 జగనన్న అమ్మఒడి - 17,000 వైఎస్ఆర్ ఆసరా కింద 3,00,000 వరకు సున్నా వడ్డీ రుణాలు రైతుభరోసా 13500 నుంచి 16000కు పెంపు (పంట వేసే సమయంలో 8000, మధ్యలో 4000 కటింగ్ సమయంలో 4000 ఇస్తామన్నారు. ) మత్స్యకారు భరోసా- లక్ష రూపాయల వరకు పెంపు వాహన మిత్ర - లక్ష వరకు పెంపు లారీ, టిప్పర్ డ్రైవర్లకు వాహన మిత్ర పథకం వర్తింపు డ్రైవర్లకు అర్ధరూపాయికే వాహన రుణాలు ఇప్పిస్తాం డ్రైవర్లు ప్రమాదాల్లో చనిపోతే 10 లక్షల బీమా కల్పిస్తాం ప్రతి నియోజకవర్గం స్కిల్ హబ్ ఏర్పాటు తిరుపతిలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు అబ్బాయిలకు2500, అమ్మాయిలకు 3000 వరకు స్కిల్ కాలేజీల్లో, యూనివర్శిటీల్లో చదువుకున్న వాళ్లకు స్టైపెండ్ మొత్తం జనాభాలో 50 శాతం దళితులు ఉండి 500పైగా ఆవాసాలు ఉంటే ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు ప్రార్థనా మందిరాల నిర్వహణకు ప్రత్యేక నిధి ఏర్పాటు తోపుడు బండ్ల వాళ్లకు ఇచ్చే డబ్బులను 15 వేల నుంచి 20 వరకు పెంపు ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు విదేశాల్లో చదువుకునేందుకు తీసుకునే బ్యాంకు రుణాలు వడ్డీ ప్రభుత్వమే భరిస్తుంది. 25 వేల జీతం తీసుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు నవరత్నాలు వర్తింపు జీవన బీమాను డెలివరీబాయ్స్‌కు వర్తింపు ఐదేళ్లలో సురక్షిత తాగునీటిపై ప్రత్యేక దృష్టి

# 99 శాతం హామీలు అమలు చేశాం

**విజయవాడ :** 2019 మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు అమలు చేశాం అన్నారు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి 2 లక్షల 77 వేల కోట్లను డీబీటీ ద్వారా ప్రజలకు అందించాం. ప్రతి రోజూ మేనిఫెస్టో చూపిస్తూనే ప్రజల్లోకి వెళ్లాం. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ మేనిఫెస్టో పంచాం. గత ఐదేళ్లలో మేనిఫెస్టోను తూచా తప్పకుండా అమలు చేశాం. ఏ నెల ఏ పథకం ఇస్తున్నామో చెప్పి మరీ ప్రజలకు అందించాం. తాము మేనిపెస్టోలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలో నిలిచిపోతుంది. గతంలో చేసిన పాదయాత్రలో తెలుసుకున్న సమస్యలను అన్నింటినీ మేనిఫెస్టలో పెట్టి అమలు చేశాం. కొన్ని ప్రకృతి వైపరిత్యాల వల్ల, కరోనా లాంటి విపత్తు వల్ల ఆర్థిక సమస్యలు ఉన్నా ఎక్కడా సాకులు చూపించలేదు.

ప్రజలకు తోడుగా ఉన్నాం... ప్రజలకు అండగా నిలబడ్డాం. మేనిఫెస్టో ఇంప్లిమెంట్ చేస్తూ... ప్రతి సంవత్సరం అది ప్రజల వద్దకు పంపించాం. ఎక్కడా లంచాలు లేకుండా వివక్ష లేకుం? బటన్ నొక్కి వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఎవరికైనా రాకుండా వాళ్లకి కూడా ఛాన్స్ ఇచ్చాం. భారత దేశ చరిత్రలోనే ఇలా జరగలేదు. మంచి చేయడమే కాకుండా ఎమ్మెల్యేలను కూడా గడపగడపకు పేరుతో ప్రజల వద్దకు పంపించాం. జరిగిన మంచిని వివరించాం. మేనిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలకు ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వాళ్లు అవి చేయకపోతే... పేదల బతుకులు ఎలా చిన్నా భిన్నం అవుతాయో అనడానికి చంద్రబాబు ప్రభుత్వమే ఉదాహరణ. 2019లో కూటమిగా పోటీ చేసిన ఈ పార్టీలే ముఖ్యమైన హామీలు అంటూ చెప్పిన వాటి అమలు గురించి మరిచిపోయారన్నారు

జగన్. ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని గుర్తు చేశారు. ప్రత్యేక హోదాను కూడా తీసుకురాలేకపోయారని విమర్శించారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని మొదటి సారిగా పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. 2 లక్షలకుపైగా ఉద్యోగాలు ఇచ్చాం. సామాజిక న్యాయాన్ని చేసి చూపించాం. నా అని పిలుచుకునే అన్న వర్గాలకు న్యాయం చేశాం. 200 స్థానాలకు 50 శాతం అంటే వంద స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు స్థానం కల్పించాం. పల్లెటూరి పిల్లలు ఐక్యరాజ్య సమితికి కూడా ఆత్మవిశ్వాసంతో ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడే పరిస్థితి ఇప్పుడు కనిపిస్తోంది. ఇప్పుడు ఐబీతో మొదలవుతుంది ప్రయాణం మొదలవుతుంది. మరో పదేళ్లు ఇదే పాలన కొనసాగితే జరిగే మార్పు గమనించాలి. ప్రపంచలో పేరున్న విశ్వవిద్యాలయాల్లో ఉండే కోర్సులు ఇక్కడ ప్రవేశ పెడుతున్నాం. విద్యా రంగంలో మొదలు పెడితే... వైద్య, వ్యవసాయ, మహిళా సాధికారకత విషయంలో, వృద్ధుల సంక్షేమంలో సామాజిక న్యాయం చేశాం. కనీవినీ ఎరుగని మార్పులు కనిపిస్తున్నాయి.

# కొండాకు మద్దతుగా దేవినేని ప్రచారం

**హైదరాబాద్ :** తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఏపీ టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమహేశ్వరరావు మద్దతు పలికారు. ఆయనకు ఓటేయాలని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని వారికి పిలుపునిచ్చారు.

ఉన్నత విద్యావంతుడు, పలు కంపెనీలు స్థాపించి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆయనకు ప్రజలు తమ మద్దతు తెలియజేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరుతున్నానన్నారు. పార్లమెంటులో పలు భాషలలో అనర్గళంగా మాట్లాడి నియోజకవర్గానికి నిధులు తీసుకురాగల సమర్థుడు, సమాజం పట్ల బాధ్యత, సేవాభావం కలిగి, నిజాయితీగా ప్రజలకు సేవ చేయాలనుకుంటున్న ఆయనకు మద్దతుగా నిలబడడం మనందరి బాధ్యత అని చెప్పుకొచ్చారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి, దేవినేని ఉమ మధ్య మంచి స్నేహం ఉన్నట్లుగా చెబుతున్నారు. పార్టీ పరంగా ఏపీలో బీజేపీ, టీడీపీ పొత్తులో ఉన్నా.. తెలంగాణ విషయంలో మాత్రం ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ ఇంకా ప్రకటన చేయలేదు. ప్రచారం కూడా చేయడం లేదు. దేవినేని ఉమా మహేశ్వరరావు కూడా పూర్తిగా వ్యక్తిగత హోదాలోనే కొండా విశ్వేశ్వర రెడ్డికి మద్దతు పలికినట్లుగా తెలుస్తోంది. ఆయన పార్టీ తరపున పిలుపునివ్వలేదు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి అఫిడవిట్ ప్రకారం ఐదు వేల కోట్ల వరకూ ఆస్తులు ఉన్న ధనవంతుడు. అనేక కంపెనీలను పెట్టి యువతకు ఉపాధినిస్తున్నారు. ప్రస్తుతంరంగారెడ్డి జిల్లా.. కెవి రంగారెడ్డి కి గుర్తుగా ఆ పేరు పెట్టారు. కెవి రంగారెడ్డి మనవడే కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఆయన అపోలో ఆస్పత్రుల కుటుంబ సభ్యుడు.

ఈ క్రమంలో ఆయన టీఆర్ఎస్ నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. మొదట 2014లో టీఆర్ఎస్ నుంచి చేవెళ్ల లోక్ సభకు పోటీ చేసి విజయం సాధించారు. ఆ పార్టీలో ఇమడ లేక 2019లో బయటకు వచ్చి కాంగ్రెస్ లో చేరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఈ సారి బీజేపీ తరపున బరిలో ఉన్నారు. ఇటీవల చేవెళ్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన రేవంత్ రెడ్డి కూడా కొండా విశ్వేశ్వర్ రెడ్డిపై ఎలాంటి ఆరోపణలు చేయలేదు. ఆయన మంచి వ్యక్తే కానీ..బీజేపీకి ఓటు వేస్తే వృధా అన్నారు వ్యక్తిగతంగా మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డికి పార్టీలకు అతీతంగా పలువురు నేతలు మద్దతు పలుకుతున్నారు. దేవినేని ఉమామహేశ్వరరావుకు ఈ ఎన్నికల్లో టిక్కెట్ లభించకపోవడంతో పోటికి దూరంగా ఉన్నారు. అయినా మైలవరం నియోజకవర్గంలో టిక్కెట్ దక్కించుకున్న వసంత కృష్ణ ప్రసాద్ కోసం ప్రచారం చేస్తున్నారు. టీడీపీ ఎన్నికల ప్రక్రియలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

ప్రజాప్రశ్న



# బీజేపీ నినాదం ముస్లిం రిజర్వేషన్ల రద్దు

అమలవుతున్నాయి. అందుకే ఈ అంశం సుప్రీంకోర్టులో ఆగిపోయింది.

**- ముస్లింలకు రిజర్వేషన్లు తీసేసి ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామని అమిత్ షా తాజా హామీ**

కర్ణాటకలో లాగే తెలంగాణలోనూ ముస్లిం రిజర్వేషన్లు తీసేసి ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామంటున్నారు. అయితే తెలంగాణలో ముస్లింలకు కులం ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తున్నారు. కానీ, మతం ఆధారంగా ఈ రిజర్వేషన్లు వర్తింప చేస్తున్నారని అమిత్ షా అంటున్నారు. ముస్లింలు భారతీయ జనతా పార్టీకి ఓటు బ్యాంక్ కాదు. వారు ఓటు వేయరు కాబట్టి వారి విషయంలో బీజేపీ ప్రత్యేకమైన వ్యూహంతో ఉంటుంది. ఇప్పుడు వారి రిజర్వేషన్లు తీసేసి ఎస్సీ, ఎస్టీలకు పెంచుతామని హామీ ఇస్తున్నారు. కుల పరమైన రిజర్వేషన్లే చట్ట పరంగా అమలవుతున్నాయి కాబట్టి ముస్లింలకు ప్రత్యేకంగా రద్దు చేయలేరు, ప్రత్యేకంగా కమిషన్ వేసి వారు అంటే ముస్లింలలో కొన్ని కులాల వారు అర్హులు కాదని తేల్చితే అప్పుడు తీసేయగలరు. అది అంత తేలిక కాదు. అందుకే ఇది రాజకీయ నినాదంగానే ఎక్కువ మంది భావిస్తున్నారు.

**- అసలు బీజేపీ వస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయని కాంగ్రెస్ ప్రచారం**

సిద్దిపేట సభలో అమిత్ షా ముస్లిం రిజర్వేషన్ల రద్దు ప్రకటన చేసిన కాసేపటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో బీజేపీపై చార్జిషీట్ వేసే కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేయాలని బీజేపీ కుట్ర చేస్తోందని, ఇదే మోదీ ఆఖరు అస్త్రమని స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ ఎజెండాను అమలు చేసేందుకు రాజ్యాంగ సవరణ జరగాలని ఇందుకోసం మోదీకి మూడింట రెండు వంతుల మెజార్టీ కావాలన్నారు. అందుకే బీజేపీ నాలుగు వందల సీట్ల టార్గెట్ గా పెట్టుకుందన్నారు.

బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని రిజర్వేషన్లను కూడా వదిలి పెట్టదని కాంగ్రెస్ చాలా కాలంగా ప్రచారం చేస్తోంది. ఇప్పుడు అమిత్ షా ముస్లిం రిజర్వేషన్ల గురించి మాట్లాడటంతో కాంగ్రెస్ మరింత అందిపుచ్చుకుని ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయింది. ఈ రిజర్వేషన్ల రద్దు పేరుతో ఓటర్లను భయపెట్టి ఎవరు ఎక్కువగా లబ్ది పొందుతారో చూడాల్సి ఉంది.

# దక్షిణాది రాష్ట్రాలకు బెంగుళూరు గతే

ఈ నేపథ్యంలోనే గత కొన్ని నెలలుగు కర్ణాటక రాజధాని బెంగళూరు తీవ్ర నీటి సమస్యతో అల్లాడిపోతూ ఉంది. అయితే తాజాగా సెంట్రల్ వాటర్ కమిషన్ సంచలన విషయాలు వెల్లడించింది. బెంగళూరు మాత్రమే కాకుండా దక్షిణాది రాష్ట్రాల్లో కూడా రానున్న రోజుల్లో తీవ్ర నీటి సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించింది. దీంతో దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళనలు నెలకొన్నాయి.ఈసారి వేసవి కాలంలో దేశంలో భానుడి భగభగలు పెరిగిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండటంతో జనం ఇళ్ల నుంచి బయటికి రావాలంటేనే భయపడిపోతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల బెంగళూరు నగరం ఎదుర్కొన్న నీటి సంక్షోభాన్ని దేశం మొత్తం చూసింది. ఈ క్రమంలోనే ఇదే సమస్య రానున్న రోజుల్లో దక్షిణ భారత రాష్ట్రాలు మొత్తం ఎదుర్కొంటాయని సెంట్రల్ వాటర్ కమిషన్ తెలిపింది. దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న రిజర్వాయర్లలో నీటిమట్టం భారీగా తగ్గుతోందని పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న రిజర్వాయర్లు ఎండిపోయే దశలో ఉన్నాయని చెప్పింది. దీంతో భవిష్యత్‌లో ఈ రాష్ట్రాల్లోని ప్రజలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కోవాల్సి ఉంటుందని వెల్లడించింది. దక్షిణ భారతదేశ రాష్ట్రాల్లో సెంట్రల్ వాటర్ కమిషన్ పర్యవేక్షణలో మొత్తం 42 రిజర్వాయర్లు ఉన్నాయి. ఈ 42 రిజర్వాయర్లలో మొత్తం 53.334 బీసీఎం (బిలియన్ క్యూబిక్ మీటర్లు) నీటిని నిల్వ చేసే సామర్థ్యం ఉంది. అయితే ఈ రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న మొత్తం నీటి నిల్వ కేవలం 8.865 బీసీఎం అని సెంట్రల్ వాటర్ కమిషన్ వెల్లడించింది. ఇది వాటి మొత్తం సామర్థ్యంలో కేవలం 17 శాతం మాత్రమేనని తెలిపింది. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడుకు సంబంధించి సీడబ్ల్యూసీ బులెటిన్‌ను విడుదల చేసింది. దక్షిణాదిన రిజర్వాయర్లలో నీటి నిల్వ తగ్గిపోతుండటంతో సాగునీరు, తాగునీరు, జలవిద్యుత్‌కు తీవ్ర ఇబ్బంది ఎదురుకానుంది. దక్షిణాది రాష్ట్రాలతోపోల్చితే తూర్పున ఉన్న రాష్ట్రాల పరిస్థితి కొంత మెరుగ్గానే ఉంది. అస్సాం, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో పదేళ్ల సగటుతో పోల్చితే.. గత సంవత్సరం నీటి నిల్వలు గణనీయమైన స్థాయిలో పెరిగాయి. ఆ రాష్ట్రాల్లో వర్షాలు బాగా కురుస్తుండటంతో రిజర్వాయర్లు నిండుకుండలను తలపిస్తూ ఉన్నాయి. తూర్పు ప్రాంతంలో ప్రస్తుతం 23 మానిటరింగ్ రిజర్వాయర్లలో మొత్తం 20.430 బీసీఎం నీటి నిల్వ సామర్థ్యంతో 7.889 బీసీఎం నీరు ఉన్నట్లు కేంద్ర జల సంఘం తెలిపింది. ఇది వాటి మొత్తం నీటి సామర్థ్యంలో 39 శాతం అని వెల్లడించింది. మరోవైపు పశ్చిమ భారతదేశంలోని గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో సీడబ్ల్యూసీ పరిశీలనలో ఉన్న 49 రిజర్వాయర్లలో నీటి నిల్వ స్థాయి 11.771 బీసీఎం ఉందని పేర్కొంది. మొత్తం సామర్థ్యంలో ప్రస్తుత నీటిమట్టం 31.7 శాతమని గత పదేళ్ల సగటు (32.1 శాతం) కంటే గతేడాది కొద్దిగా నీటి నిల్వ స్థాయి తగ్గిందని తెలిపింది. ఇవే కాకుండా దేశంలోని ఉత్తర, మధ్య ప్రాంతాల్లో కూడా నీటి నిల్వ స్థాయిలు తగ్గినట్లు వెల్లడించింది.

# తెలంగాణ సాధించిన వ్యక్తిని, సీఎం రేవంత్ రెడ్డి దూషించవచ్చా.?

ఈరోజు శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో అన్నం తింటుంటే రెండుసార్లు కరెంట్ పోయిందన్నారు. మనం మిషన్ భగీరథతో బ్రహ్మాండంగా ఇంటింటికి నీళ్లు అందించామన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో మళ్లీ బోర్లు వేస్తున్నారని, నీళ్ల ట్యాంకర్లు వస్తున్నాయని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ఎందుకు అమలు చేయలేకపోతోందని ప్రశ్నించారు. ఈరోజుకు తెలంగాణ పార్టీ పుట్టి 23 సంవత్సరాలయిందని పిడికెడు మందితో ప్రారంభమైన పార్టీ తెలంగాణను సాధించిందన్నారు. తాను మహబూబ్ నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణను సాధించుకున్నామని గుర్తు చేశారు.

తెలంగాణ సాధించాక బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలను కోడిపిల్లలను సాకుకున్నట్లు అభివృద్ధి చేసుకున్నామని పేర్కొన్నారు. పాలమూరును బాగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఇక్కడి వరికోతలు, ధాన్యపురాశులు చూస్తే తనకు ఆనందం కలిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇష్టారీతిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ఆడబిడ్డకు రూ.2500, తులం బంగారం, అమ్మాయిలకు స్కూటీలు, వరికి రూ.500 బోనస్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలను పక్కన పెట్టారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇరవై నాలుగు గంటలు విద్యుత్ ఇచ్చామని ఇప్పుడు పవర్ కట్‌తో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పటికే 225 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ మనకు అక్కరకు రాని చుట్టమన్నారు. బీజేపీ హయాంలో అన్ని ధరలు పెరిగాయని విమర్శించారు. తెలంగాణలో జరిగే ఎన్నికల కోసం గుజరాత్ ముఖ్యమంత్రి ఇక్కడకు రావాలా? అని ప్రశ్నించారు.

# జగన్ 85 శాతం హామీలు నెరవేర్చలేదు

.గ్రామాల్లో ఎవరైనా టీడీపీ వాళ్లు గట్టిగా మాట్లాడితే వాళ్లకు పింఛను కట్, రేషన్ కట్ నీ భూమి కూడా లాగేసుకుంటాం నీ ఇంటికి దారిలేదు అంటారా? నీకు శత్రువులా వాళ్లు? ఇది ప్రజాస్వామ్యమా? నార్త్ కొరియాలో ఒకాయన ఉన్నాడు ఆయన పేరు కిమ్. ఆ కిమ్ ఎవరైనా నవ్వితే కొడతాడు. ఇక్కడ కూడా ఒకాయన ఉన్నాడు మీరు ఏడిస్తే ఆయన కొడతాడు, ఆయన కొడుతున్నా మీరు నవ్వుతూనే ఉండాలి. ఇలాంటి పిచ్చోడితో మనం ఏం చేస్తాం? మళ్లీ బాదుడులేని రాష్ట్రం కావాలంటే కూటమి గెలవాలి. ఇక్కడ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా, ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. మన ప్రభుత్వం రావాలంటే వాళ్లిద్దరూ గెలవాలి. ఇవాళ కూడా జగన్ మేనిఫెస్టోలో యువతకు ఉద్యోగాల గురించి చెప్పలేకపోయాడు. ఇప్పుడు మేం మరోసారి చెబుతున్నాం మేం అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. తొలి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతాం. నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తాం. జగన్ అంటున్నాడు సంపద లేదట, నిరుద్యోగ భృతి ఇవ్వలేడట, నువ్వు తప్పుకో మేం చెప్పినవన్నీ చేసి చూపించడమే కాదు చరిత్రను తిరగరాస్తాం అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం. అందుకే యువతకు చెబుతున్నా సైకిల్ ఎక్కండి జనసేన గ్లాసు పట్టుకోండి, కమలం పువ్వును కూడా ఉంచుకోండి. అంగన్వాడీలకు, హోంగార్డులకు న్యాయం చేస్తాం. టీచర్లను ఆదుకుంటాం, ఇంటివద్దనే పెన్షన్లు అందిస్తాం.

మన సూపర్ సిక్స్ అదుర్స్ కానీ జగన్ నవరత్నాలు నవమోసాలుగా తయారయ్యాయి మన సూపర్ సిక్స్ ముందు వెలవెలబోతున్నాయి. రాబోయే రోజుల్లో జగన్ ను చూసి పరిశ్రమలు పారిపోతాయి, అభివృద్ధి ఆగిపోతుంది చివరికి ఇంటింటికీ గంజాయి డోర్ డెలివరీ చేస్తాడు! జగన్ నెత్తిన రూపాయి పెట్టి వేలం వేస్తే కొనేవాడు లేడు, ఈ దుర్మార్గుడ్ని ఎవరైనా కొంటారా? మీ నాన్నే నిన్ను చూసి భయపడిపోయి బెంగళూరు పంపించాడు. తల్లికి అన్నం పెట్టనివాడు ప్రజలకు ఏమైనా చేస్తాడా? తల్లిని గౌరవించని వాడు సమాజాన్ని గౌరవిస్తాడా? ఆత్మకూరులో పేరుకే విక్రమ్ రెడ్డి ఎమ్మెల్యే. పెత్తనం మరొకరిది. కాంట్రాక్టులు, ఇసుక దందాలు, ఎర్రచందనం స్మగ్లింగ్, లే అవుట్లు, మైనింగ్ డీల్స్ ఇలా అన్నింట్లోనూ దోపిడీ!" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

# రైతులు, మహిళలకు జగన్ వరాల జల్లు

పెంచుతున్నట్లు ప్రకటించారు.

- వైఎస్సార్ చేయూత పథకం 8 విడతల్లో రూ.75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు
- రెండు విడతల్లో పింఛన్లు రూ.3500 చెల్లిస్తామని ప్రకటించారు (2028 జనవరిలో రూ.25, 2029 జనవరిలో 2029లో పెంపు)
- వైఎస్సార్ కాపు నేస్తం నాలుగు దశల్లో రూ.60 వేల నుంచి రూ.లక్షా 20వేలకు పెంపు
- వైఎస్సార్ సున్నా వడ్డీ కింది రూ.3 లక్షల వరకు రుణాలు ఇస్తామని ప్రకటించారు
- వైఎస్సార్ ఈబీసీ నేస్తం నాలుగు విడతల్లో రూ.45వేల నుంచి రూ. లక్షా 5 వేలకు పెంపు
- కళ్యాణ మస్తు, షాదీ తోఫా కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు
- వైద్యం, ఆరోగ్యశ్రీని మరింతగా విస్తరిస్తామన్న ప్రకటించారు
- రైతు భరోసా కింద ఇచ్చే సొమ్ము రూ.13,500 నుంచి రూ.16వేలు పెంపు (కౌలు రైతులకు రైతు భరోసా కొనసాగింపు)
- అర్హులై ఇళ్ల స్థలాలు లేనివాళ్లందరికీ ఇళ్లు, ఇళ్ల పట్టాల కొనసాగింపు
- అమ్మ ఒడి, విద్యాకానుక, మహిళలకు వైఎస్సార్ చేయూత తదితర పథకాల కొనసాగింపు
- ఆటో, ట్యాక్సీ, లారీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ ప్రకటించారు
- ఆటో, ట్యాక్సీ, లారీ డ్రైవర్లకు రూ.10 లక్షల ప్రమాద బీమా అమలు
- లారీ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లకు కూడా వాహన మిత్ర వర్తింపు
- వాహన మిత్రను ఐదేళ్లలో రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంపు
- చేనేతలకు ఏడాదికి రూ.24 చొప్పున, ఐదేళ్లలో రూ.లక్షా 20 వేలు
- నాడు-నేడు, ట్యాబ్‌ల పంపిణీ కొనసాగింపు, 2025 నుంచి ఒకటో తరగతి ఐబీ సిలబస్
- ప్రతీ నియోజకవర్గంలో స్కిల్ హబ్.. జిల్లాకో స్కిల్‌డెవలప్‌మెంట్ కాలేజీ.. తిరుపతిలో స్కిల్ యూనివర్సిటీ
- స్విగ్గీ, జొమాటో లాంటి డెలివరీ కంపెనీల్లో పని చేస్తున్న గిగా సెక్టార్ ఉద్యోగులు ప్రమాదవశాత్తూ మరణిస్తే వైఎస్సార్ బీమా వర్తింపు
- ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు కూడా విదేశాల్లో చదువుకునేందుకు రుణాలు
- ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ఉచిత కరెంట్

### రాజధానికి సంబంధించి సీఎం జగన్ హామీలు

- మళ్లీ అధికారంలోకి రాగానే విశాఖను రాజధానిని చేస్తాం
- రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్‌గా విశాఖను తీర్చి దిద్దుతాం
- అమరావతిని శాసనరాజధానిగా చేస్తాం
- కర్నూలును న్యాయ రాజధానిగా అభివృద్ధి చేస్తాం

### వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో వివరాలు ఇవే

2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99శాతం నెరవేర్చామన్నారు సీఎం జగన్. ఈ ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత తమకు దక్కుతుందన్నారు. తన పాదయాత్రలో ఎన్నో కష్టాలు చూశానని చదివించాలని ఉన్నా చదివించలేని తల్లుల పరిస్థితిని కళ్లారా చూశానన్నారు. తాను చూసిన పరిస్థితులకు పరిష్కారం కోసం ఈ 58 నెలల పాలనతో పని చేశానని పేదలకు సంక్షేమం అందించామన్నా. అర్హులను జల్లెడ పట్టి మరీ వెతికి సంక్షేమం అందించాం. ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్లడమూ ఎప్పుడూ జరగలేదన్నారు. ఏ నెలలో ఏ పథకం ఇస్తామో చెప్పి పథకాన్ని అమలు చేశామన్నారు. తాను సాధ్యమయ్యే హామీలు ఇచ్చి హీరోలా జనాల్లోకి వెళుతున్నానన్నారు. కోవిడ్ మహమ్మారి ప్రభావంతో రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా ఆదాయం లేకపోయినా ఎలాంటి సాకులు చూపలేదన్నారు. మేనిఫెస్టో అమలుకు ఎన్ని సమస్యలు వచ్చినా చిరు నవ్వుతో ప్రజలకు తోడుగా ఉన్నామన్నారు. అర్హులకు మాత్రమే పథకాలను అందించామని కులాలు, పార్టీలు కూడా చూడకుండా మంచిని చేశామన్నారు. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించామన్నారు జగన్. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చిందని ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో, అధికారి దగ్గర మేనిఫెస్టో ఉంది. మేనిఫెస్టోను ప్రతీ ఇంటికి పంపించామన్నారు. ఓ ప్రొగ్రెస్ కార్డు మాదిరి ఏం ఏం చేశామన్నది ప్రజలకు వివరించామన్నారు. మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయానని, చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు చేయగలిగింది మాత్రమే చెప్పానన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చారా అని ప్రశ్నించారు. నిరుద్యోగులు, మహిళలు, రైతుల్ని మోసం చేశారన్నారు. చంద్రబాబు హయాంలో 32వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తే, తమ ప్రభుత్వ హయాంలో 2 లక్షల 31వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు.

ప్రజలు నమ్మి ఓటేస్తే కనీసం ఒక్క హామీ అయినా చంద్రబాబు నాయుడు అమలు చేశారా? అని ప్రశ్నించారు జగన్. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసిందని రుణమాఫీ, డ్వాక్రా రుణాల పేరుతోనూ చంద్రబాబు మోసం చేశారన్నారు. సున్నా వడ్డీని ఎగ్గొట్టారని సింగపూర్‌ను మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారన్నారు. ప్రతీ నగరంలోనూ హైటెక్ సిటీ కడతానంటూ అబద్ధాలు చెప్పారని.. కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని కూడా పట్టించుకోకుండా అదేమైనా సంజీవనా? అంటూ వెటకారంగా మాట్లాడారన్నారు. విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు?. రాజకీయ నాయకుడంటే తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫోటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలన్నారు. మొట్టమొదటిసారిగా సామాజిక న్యాయం అమలు అవుతోందన్నారు సీఎం జగన్. సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్నాం. చట్టం అమలు చేసి 50 శాతం రిజర్వేషన్లతో నామినేటెడ్ పదవులు ఇచ్చామని బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీలకు పదవులిచ్చాం. 60 శాతం మంత్రి పదవులు పేద విద్యార్థులు అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడితే మంచి ఉద్యోగాలు వస్తాయి. గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యాన్ని సాధ్యం చేసి చూపించాం. పంటల కొనుగోలులో దళారుల వ్యవస్థ లేకుండా చేశామన్నారు. తాము ఇచ్చిన హామీలను ఎంతో నిష్ఠగా అమలు చేశామన్నారు. చంద్రబాబు మాట్లాడితే సంపద సృష్టిస్తానంటారని చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో సంపద సృష్టిని పరిశీలిస్తే.. ప్రతీ ఏడాదిలోనూ రెవెన్యూ లోటే కనిపించిందన్నారు. ఆ వివరాలను సీఎం వివరించారు. ఈ లెక్కలన్నీ గమనిస్తే మరి ఎక్కడ సృష్టించారని ప్రశ్నించారు. తాను సంపద సృష్టించానని చంద్రబాబు సిగ్గు లేకుండా ఎలా చెప్పుకుంటున్నారు? అని సీఎం జగన్ ప్రశ్నిచారు. మొట్టమొదటిసారిగా సామాజిక న్యాయం అమలు అవుతోందన్నారు. సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్నాం. చట్టం అమలు చేసి 50 శాతం రిజర్వేషన్లతో నామినేటెడ్ పదవులు ఇచ్చామన్నారు. ట్యాక్స్‌లు వేసి బాదేస్తున్నారని ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు హయాంలో పన్నుల భారం 6.57 శాతం అయితే జగన్ హయాంలో 6.35 శాతం. అన్నింటికీ లెక్కలు ఉన్నాయన్నారు. చంద్రబాబు హయాంలో అప్పులు 21.8 శాతం పెరిగాయని రెండేళ్లలో కోవిడ్ పరిస్థితులతో ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ఆరోగ్యశ్రీ, సంపూర్ణ పోషణ, ఫీజు రియంబర్స్‌మెంట్, గోరుముద్ద, ఈ పథకాలన్నీ ఆపడం ఎవరి చేత కాదని జగన్ ఎంతో కష్టపడితేనే ఈ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. వీటిని ఆపడం, తొలగించడం ఎవరి వల్ల కాదన్నారు. చంద్రబాబు చెబుతున్న పథకాలను రూ.లక్షా 21 వేల కోట్లు అవసరమని ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఏడాదికి రూ.9 వేల 100 కోట్లు ఖర్చు చేయాల్సిందే అన్నారు. అంటే చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ 10 హామీలకు మన సంక్షేమ పథకాల కలిపి అమలు అమలు చేయాలంటే కచ్చితంగా అక్షరాల రూ.లక్షా 50 వేల కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరి ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

# ఆరెస్సెస్ భావజాలాన్ని అమలు చేయడానికే రిజర్వేషన్లు రద్దు

తోడయ్యారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఒక్కో ప్రాంతాన్ని తమ పరిధిలోకి తెచ్చుకున్నాయని చెప్పారు. ఆరెస్సెస్, బీజేపీతో కలిసి రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండు వంతుల సభ్యుల మద్దతు కావాలి. అందుకే 400 సీట్లు కావాలని మోదీ, అమిత్ షా చెప్పడం వెనుక రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ ప్రధాన అజెండా అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ విధానాలను రాహుల్ గాంధీ, తాము అడ్డుకుంటున్నామన్న కోపంతో హిందువుల ఆస్తులను గుంజుకుంటారని, రెండు ఇండ్లు ఉంటే ఒకటి లాక్కుంటారని, మహిళల మెడలో తాళిబొట్లు తెంపేస్తారని బీజేపీ నేతలు, కేంద్రం పెద్దలు కాంగ్రెస్ పై దుష్ప్రచారం చేస్తున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టు తీర్పు ప్రకారం.. భార్య ఆస్తి వాడుకుంటే భర్త తిరిగి ఆమెకు ఆ మొత్తం ఇవ్వాల్సిందేనన్నారు.

### 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు లేని దేశంగా భారత్

ఆరెస్సెస్ భావజాలాన్ని అమలు చేయడానికి బీజేపీ కుట్రలు చేస్తోందని, 400 సీట్లు వస్తే తద్వారా రిజర్వేషన్లు లేని దేశంగా భారత్ ను చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ, దళితులలో ఉప కులాలు వస్తే.. వీరందర్నీ ఒకే సమాజంగా చూపించేందుకు ఇబ్బందిగా ఉందని రిజర్వేషన్లు రద్దుకు పావులు కదుపుతున్నారని చెప్పారు.

రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లు రద్దు చేసి దళితులు, ఓబీసీలను ఈస్ట్ ఇండియా కంపెనీల ముందు గతంలో నిల్చోబెట్టినట్లు, అదానీ, అంబానీల ముందు వాళ్లను మళ్లీ చేతులు కట్టుకుని నిల్చోబెట్టాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడం లేదని మోదీ, అమిత్ షా ఎక్కడా చెప్పడం లేదని ప్రజలు గుర్తించాలన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు క్షమాపణ చెప్పండి

ఎంతో దుర్భరమైన జీవితం గడుపుతున్నారని లేఖలో పేర్కొన్నారు. వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులతో పాటు జీవన ప్రమాణాలు కూడా అధ్వానంగా ఉన్నాయి. ప్రత్యేక చర్యలతో వారిని ఆదుకోవాల్సింది పోయి, వారికి రాజ్యాంగపరంగా దక్కాల్సిన హక్కులకు కూడా దిక్కులేని పరిస్థితి మీ పాలనలో ఎదురవుతోందని విమర్శించారు.

### ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్లిస్తారా.?

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్. నిధులు దారి మళ్లించారని వారి కోసమని రూపొందించి, మీరొచ్చేదాకా కొనసాగుతున్న 28 పథకాలు, కార్యక్రమాలను నిర్దయగా నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా వారిని ఎదగనీయకుండా, అవకాశాలకు కత్తెర వేసి మొగ్గలోనే తుంచే దుర్మార్గాన్ని మీరు పాటిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు జరుగుతున్నా, దాష్టీకాలు పెరుగుతున్నా పట్టనట్టే ఉన్నారు. వాటిని నివారించి వారిని కాపాడే నిర్దిష్ట చర్యలు లేవు. ప్రధానంగా వారికి రక్షణ లేదు. పైగా, ఇలా దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న వారిలో ఎక్కువమంది మీ పార్టీకి చెందిన పెత్తందార్లు, మోతుబర్లు, రౌడీ మూకలేనని ఆరోపించారు.

### ఆదరించిన ఎస్సీ, ఎస్టీల్ని వంచిస్తారా.?

ఎన్నికల ముందు నుంచీ మిమ్మల్ని అక్కున చేర్చుకొని, ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలు మీపై ఎంతో విశ్వాసం చూపించారు. కానీ, మీరు ఎక్కడ అవకాశం దొరికినా, వేదికెక్కి ప్రసంగించినా 'నా ఎస్సీలు, నా ఎస్టీలు' అంటూనే వారిని వంచించారన్నారు. మేలు చేయకపోగా కీడు చేస్తున్నారు. డా సుధాకర్ కు జరిగిన దారుణమైన అవమానమైతేనేమి, సుబ్రహ్మణ్యాన్ని మీ ఎమ్మెల్సీ మట్టుబెట్టిన విధానమైతేనేమి, దళితుల శిరోముండనమైతేనేమి, చివరికి మీ పార్టీ సీనియర్ నాయకుడు, దశాబ్దాల క్రితం దళితులపై చేసిన దాష్టీకాలకు, నేడు కోర్టులో శిక్షపడ్డా ఆయనను అందలం ఎక్కించాలని సిగ్గు, సంస్కరం వదిలేసినా మీ నాయక్వానికే చెల్లుతుంది. అయినా మర్డర్లు, గూండాయిజాలు చేసే నాయకులను మోసే సంస్కృతి మీలో నిలువెల్లా నిండిపోయిందని చెప్పకనే చెపుతోంది. అంతెందుకు, ఇప్పుడు కూడా మీ పార్టీలోని దళిత నాయకులు, ఏరుదాటి తెప్పతగలేసే మీ బరితెగించిన వాలకాన్ని తట్టుకోలేక ఎలా బయటకు వస్తున్నారో వేరే చెప్పాలా అని ప్రశ్నించారు.

### ఎన్నికలయ్యాక ఎస్సీ,ఎస్టీల్ని ఎందుకు పట్టించుకోలేదు.?

రాష్ట్ర జనాభాలో 16.8 శాతంగా ఉన్న ఎస్సీలు, 5.3 శాతంగా ఉన్న ఎస్టీలు ఎన్నికలయ్యాక మీ కంటికి కనిపించకపోవడం, ఇప్పుడు మళ్లీ ఎన్నికలు రాగానే కనిపించడం అన్నది అతిపెద్ద దుర్మార్గమన్నారు. మీరు పాలనా పగ్గాలు చేపట్టిన తొలి నాలుగేళ్లలోనే ఎస్సీ, ఎస్టీలకు ఎంతటి అన్యాయం జరిగిందో గణాంకాలే చెబుతాయి. ఉప ప్రణాళిక కింద బడ్జెట్ లో ఎస్సీలకు ప్రతిపాదించిన రూ. 89,706 కోట్లకు బదులు రూ. 66,656 కోట్లు మాత్రమే కేటాయించి రూ. 23,050 కోట్లకు గండికొట్టారు. ఇదే ఉప ప్రణాళిక ప్రకారం ఎస్టీలకు వాస్తవిక బడ్జెట్ రూ. 28,990 కోట్లు కాగా, రూ. 22,443 కోట్లు మాత్రమే కేటాయించి రూ.6547 కోట్ల మేర గండికొట్టారు. దీన్నిబట్టి ఎస్సీ, ఎస్టీల పట్ల మీ చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చన్నారు.

### దళితలపై దాడులు ఎక్కువ

దక్షిణ భారతదేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంత ఘోరంగా దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని షర్మిల లేఖలో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రక్షణే లేకుండా పోతోంది. నెలకు సగటున ముగ్గురు హత్యలకు గురవుతున్నారు. వారానికి నలుగురు దళిత' గిరిజన మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. సగటున రోజూ ఏడు దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు చోటుచేసుకుంటున్నాయని 2021లో స్వయానా మీ సాంఘిక సంక్షేమ శాఖ వారు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక స్పష్టం చేసిందన్నారు. రాజకీయంగా కూడా ఎస్సీ, ఎస్టీలపైన మీది చిన్నచూపే! స్థిరంగా ఎదగనీయకుండా వారిని మొక్కగా ఉన్నపుడే చిదిమేస్తారా? ఎస్సీల్లో 12 మంది సిట్టింగ్ కు ఇప్పుడు మీ పార్టీ టిక్కెట్లు నిరాకరించారు. మరో 6 మందికి స్థానచలనం కలిగించారు. కింది స్థాయిలోని స్థానిక సంస్థల్లోనూ ఇదే పరిస్థితి అన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం స్థాపిస్తారు. ఆయన విధానాల స్ఫూర్తిని మాత్రం సమాధి చేస్తారా? ఇదెక్కడి న్యాయమని షర్మిల ప్రశ్నించారు. ఇకపై ఏ వివక్షా లేకుండా, తప్పులు జరక్కుండా జాగ్రత్తలు తీసుకుంటామని మాటివ్వండి. వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యల్ని తక్షణం చేపట్టాలని లేఖలో డిమాండ్ చేశారు.

### అరకు నియోజకవర్గంలో ప్రచారం

ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల అరకు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు. బాక్సైట్ తవ్వకాల విషయంలో ప్రజా అభిప్రాయం గౌరవించారు వద్దు అంటే వదిలేశారన్నారు. ఇప్పుడు జగన్ అక్రమంగా బాక్సైట్ తవ్వకాలకు అనుమతి ఇచ్చారన్నారు. అదానీ లాంటి వాళ్లకు 7 హైడ్రో పవర్ ప్రాజెక్ట్ లకు అనుమతి ఇచ్చాని. ఇది అక్రమం కాదా అని ప్రశ్నించారు. కనీసం 45 ఏళ్లకే పెన్షన్ పథకం ఎంతమందికి ఇస్తున్నారో తెలియదన్నారు. అప్పులు తప్పా మనకు ఏమీ లేదు, చేతిలో చిప్ప తప్పా ఏమి లేదు మళ్ళీ ఇలాంటి పార్టీలను మనం గెలిపించడం అవసరమా అని షర్మిల ప్రశ్నించారు.

# నా సవాల్‌కు సిద్ధమా.?

అమలుపై చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇరు పార్టీల నేతల డ్రామాలాడుతూ మీడియాలో బ్రేకింగుల కోసం యత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని.. అయినా వాటిని అమలు చేసినట్లు పచ్చి అబద్దాలాడుతున్నరని కాంగ్రెస్‌పై ఫైరయ్యారు. వాటిని అమలు చేసినట్లు నిరూపిస్తే తాను ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటానని అన్నారు. అవసరమైతే కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు సిద్ధమేనని అన్నారు. నిరూపించకపోతే కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థులు ఎన్నికల బరి నుండి తప్పుకునేందుకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు తన సవాల్‌ను స్వీకరించి డేట్, టైం, వేదిక నిర్ణయిస్తే వచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పొలిటికల్ డ్రామాలాడుతున్నారు. ఒకాయన పంద్రాగస్టులోపు 2 లక్షల రుణమాఫీ చేస్తానని అంటుంటే ఇంకోకాయన సాధ్యం కాదు, రాజీనామా చేస్తానని మీడియాలో బ్రేకింగుల కోసం ఇద్దరూ కలిసి డ్రామాలాడుతూ 6 గ్యారంటీలపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు యత్నిస్తున్నారు. వాళ్లిద్దరికీ నేను సవాల్ చేస్తున్నా అసెంబ్లీ ఎన్నికల్లో వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నరు. మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీత అని మోసం చేశారు ఇప్పుడేమో 6 గ్యారంటీలను అమలు చేశామని అబద్దాలాడుతున్నారు. మీరు మహిళలకు తులం బంగారం, స్కూటీతోపాటు నెలనెలా రూ.2500 బ్యాంకులో జమ చేసినట్లు ఆసరా పెన్షన్లను రూ. 4 వేలు ఇస్తున్నట్లు ఇండ్లులేనోళ్లకు జాగా, రూ.5 లక్షలిస్తున్నట్లు.. రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇచ్చినట్లు రుజువు చేస్తే నేను పోటీ నుండి తప్పుకునేందుకు నేను సిద్ధం. మీరు నిరూపించకుంటే 17 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులంతా పోటీ నుండి తప్పుకుంటారా?.

ఈ సవాల్‌ను స్వీకరించే దమ్ము కాంగ్రెస్ నేతలకు ఉందా ? అభ్యర్థుల ఉప సంహరణకు ఎల్లుండి చివరి తేదీ. ఆలోపు నిరూపిస్తే నేను పోటీ నుండి తప్పుకుంటా. ఎన్నికల్లోపు నిరూపించినా సరే నేనే స్వయంగా కాంగ్రెస్ అభ్యర్ది తరపున ప్రచారం చేస్తా. దమ్ముంటే నా సవాల్ కు స్పందించాలి. మీకు నిజంగా బైబిల్, ఖురాన్, భగవద్గీత మాదిరిగా మేనిఫెస్టో పవిత్రమైనదైతే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటే నా సవాల్‌ను స్వీకరించాలి. ప్రజల ముందు ఆధారాలతోసహా నిరూపించాలి. డేట్, టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి. అమర వీరుల స్థూపం వద్దకైనా వస్తా సర్దార్ పటేల్ విగ్రహం వద్దకైనా భాగ్యనగర్ అమ్మవారి ఆలయం వద్దకైనా సరే ఎక్కడికైనా వచ్చేందుకు నేను సిద్ధం. అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

# ఉడుకుతున్న తెలంగాణ

ఏర్పడిన ఉపరితల ఆవర్తనం బలహీనపడగా నేడు కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు, తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు.

పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీస్తాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు.



# హాలీవుడ్‌లోనూ అవే కష్టాలు : ప్రియాంక

బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతూనే హాలీవుడ్‌లో స్థిరపడ్డారు ప్రియాంక చోప్రా. అక్కడకు వెళ్లిన తొలినాళ్లలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. అక్కడి వారెవరూ కనీస గౌరవం ఇవ్వలేదన్నారు. 'భారత్‌లో ఉన్నప్పుడు హాలీవుడ్ ప్రముఖ మ్యాగజైన్‌ల కవర్‌పై నా ఫొటో ఆరుసార్లు వచ్చింది. విదేశాలకు వచ్చాక ఎవ్వరూ కనీసం నాతో ఒక మీటింగ్ కూడా నిర్వహించలేదు. ఎన్నో ఎదురుదెబ్బలు, తిరస్కరణలు అనుభవించాను. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మౌనంగా నాపని నేను చేశాను. అదే ఈరోజు హాలీవుడ్‌లోనూ నాకు గుర్తింపు రావడానికి కారణమైంది. భారత్ నుంచి ఇక్కడకు రాగానే ఎంతో భయపడ్డాను. నాకు తెలియని పరిశ్రమ, పలకరించేవారు ఎవ్వరూ లేరు. ఒక్కోసారి అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా ఉన్న భావన మనసును కుంగదీసేది. అయినా ధైర్యంగా ముందుకు సాగాను' అని చెప్పారు. గతంలో ప్రియాంక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బాలీవుడ్ లోని రాజకీయాలకు విసిగిపోవడం వల్లే హాలీవుడ్ లో స్థిరపడ్డాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 'హిందీ చలన చిత్ర పరిశ్రమలో నన్ను ఓ మూలకు తోసేశారు. ఎవరూ నాకు అవకాశాలు ఇవ్వట్లేదు. పలువురితో విభేదాలు ఏర్పడ్డాయి. అక్కడ రాజకీయాలు ఉంటాయి. వాటితో నేను విసిగిపోయా. అందుకే బాలీవుడ్ నుంచి బ్రేక్ తీసుకోవాలనిపించింది. అలా అమెరికా వచ్చేశా' అని చెప్పారు. ఇటీవల తన భర్తతో కలిసి 'లవ్ అగైన్' తో అలరించిన ప్రియాంక.. 'హెడ్ ఆఫ్ స్టేట్' అనే యాక్షన్ కామెడీ చిత్రంలో నటిస్తున్నారు. అలాగే త్వరలో విడుదల కానున్న 'టైగర్' అనే డాక్యుమెంటరీలో అంబా అనే ఆడపులి పాత్రకు తన గొంతు అందిస్తున్నారు.



# ప్రేమబంధానికి శృతి గుడ్‌బై

అగ్ర కథానాయిక శృతిహాసన్ తన ప్రేమబంధానికి గుడ్‌బై చెప్పిందా? అంటే ఔననే అంటున్నాయి ముంబయి సినీ వర్గాలు. డూడుల్ ఆర్టిస్టు శాంతను హజారికాతో ఈ భామ కొంతకాలంగా ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. తన లవ్‌ఎ్గ÷ర్‌పై శృతిహాసన్ బహిరంగంగా ఎప్పుడూ స్పందించనప్పటికీ.. ప్రియుడితో తీయించుకున్న ఫొటోలను తరచుగా సోషల్‌మీడియాలో పోస్ట్ చేసేది.

ఈ జంట ముంబయిలో సహజీవనం సాగిస్తున్నారనే వార్తలు కూడా వచ్చాయి. తాజా సమాచారం ప్రకారం ఈ జంట విడిపోయినట్లు తెలిసింది. వ్యక్తిగత కారణాల వల్ల విడిపోయారని, పరస్పర అంగీకారంతోనే తమ బంధానికి గుడ్‌బై చెప్పుకున్నారని వార్తలొస్తున్నాయి.

ఈ ప్రచారానికి బలం చేకూరుస్తూ ఈ ప్రేమజంట సోషల్‌మీడియాలో ఒకరినొకరు అన్‌ఫాలో అయ్యారు. 'ఈ ప్రయాణంలో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నా. ఇతరులనూ అర్థం చేసుకున్నా' అంటూ శృతిహాసన్ పెట్టిన పోస్ట్ కూడా వారి బ్రేకప్‌ను నిర్ధారిస్తున్నదని అమె అభిమానులు అంటున్నారు. అయితే ఈ వార్తల్లో నిజానిజాలేమిటో తెలియాలంటే ప్రేమికులిద్దరిలో ఎవరో ఒకరు స్పందించాల్సిందేనని అభిమానులు అనుకుంటున్నారు. ఇక కెరీర్‌పరంగా శృతిహాసన్ వరుస విజయాలతో దూసుకుపోతున్నది. ప్రస్తుతం డెకాయిట్, చెన్నై స్టోరీ చిత్రాల్లో శృతిహాసన్ నటిస్తున్నది.

# రామాయణంపై నెటిజన్ల అత్యుత్సాహం




ఆలూలేదు..చూలూ లేదన్న సామెత లాగా ఇప్పుడు రామాయణం సినిమా కథ నడిపించేస్తున్నారు. రణబీర్‌కపూర్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'రామాయణ' సినిమా షూటింగ్ ఇటీవలే ముంబయిలో మొదలైందన్న విషయం నిర్మాతలకే తెలియదు. కానీ షూటింగ్ ప్రారంభం అయినట్లు సోషల్ మీడియాలో షేక్ చేస్తున్నారు. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తుండగా, రావణాసురుడి పాత్రను కన్నడ అగ్ర హీరో యష్ పోషిస్తున్నారు. నితీష్ తివారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా అంచనాలున్నాయి. ఇదిలావుండగా రావణుడి పాత్ర కోసం యష్ ఇప్పటి నుంచే కసరత్తులు చేస్తున్నట్లు తెలిసింది. కాస్త భారీకాయంతో కనిపించేందుకు ఆయన 20 కిలోల బరువు పెరగాలని నిర్ణయించుకున్నారట. ఇప్పటికే ఈ దిశగా ఆయన ప్రయత్నాలు మొదలు పెట్టారని అంటున్నారు. ప్రస్తుతం యష్ 'టాక్సిక్' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఇది పూర్తయిన తర్వాతే ఆయన 'రామాయణ' సెట్‌లోకి అడుగుపెట్టబోతున్నారు. ప్రస్తుతం ముంబయిలో వేసిన అయోధ్య సెట్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నది. సాయిపల్లవి జూన్‌లో షూటింగ్‌లో జాయిన్ కానుంది.

# ఓటిటిలోకి వస్తున్న 'మంజుమ్మల్ బాయ్స్'

మలయాళ చిత్రసీమలో సంచలనం సృష్టించిన చిత్రం 'మంజుమ్మల్ బాయ్స్' ఇటీవల విడుదలైన ఈ థ్రిల్లర్ తెలుగులోనూ మంచి టాక్ తెచ్చుకుంది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయింది. డిస్నీ హాట్‌స్టార్ వేదికగా మే5 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 2006లో జరిగిన వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని దర్శకుడు చిదంబరం ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సౌబిన్ షహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్‌భాసి, షా జార్జ్ మరియన్, లాల్ జూనియర్ కీలక పాత్రల్లో నటించారు.కేరళలోని కొచ్చికి చెందిన కుట్టన్ , స్థుభాష్ (శ్రీనాథ్)తో పాటు ?స్నహితులందరూ సొంత ఊళ్లోనే చిన్నాచితకా ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఈ గ్యాంగ్‌కు మంజుమ్మల్ బాయ్స్ పేరుతో ఓ అసోసియేషన్ ఉంటుంది. వీరంతా కలిసి ఓసారి కొడైకెనాల్ టూర్‌కు వెళ్తారు. ఈ విహారయాత్రకు సుభాష్ మొదట రానని చెప్పినా కుట్టన్ బలవంతం మీద ఆఖరి నిమిషంలో కార్ ఎక్కుతాడు. మంజుమ్మల్ బ్యాచ్ కొడైకెనాల్‌లోని అందమైన ప్రదేశాలన్నీ చూశాక ఆఖరిలో గుణ కేవ్స్ చూడటానికి వెళ్తారు. ఆ గుహలు బయట నుంచి చూడటానికి ఎంత రమణీయంగా ఉంటాయో.. అంతే ప్రమాదకరం కూడా. ఎందుకంటే అక్కడ వందల అడుగుల లోతున్న ఎన్నో ప్రమాదకరమైన లోయలున్నాయి. వాటిలో డెవిల్స్ కిచెన్ కూడా ఒకటి. దాదాపు 150 అడుగులకు పైగా లోతున్న ఆ లోయలో 13మందికి పైగా పడిపోయారు.. వీరిలో ఏ ఒక్కరూ ప్రాణాలతో తిరిగిరాలేదు. అందుకే గుణ కేవ్స్ లోని ఆ ప్రమాదకర లోయలున్న ప్రాంతాలున్న చోటుకు వెళ్లడాన్ని అటవీశాఖ వారు.. పోలీసులు నిషేధించారు. కానీ, మంజుమ్మల్ బాయ్స్ అక్కడున్న అటవీ సిబ్బంది కళ్లుగప్పి.. ఫెన్సింగ్ దాటి గుణ కేవ్స్‌లోని ఆ ప్రమాదకరమైన ప్రదేశానికి వెళ్తారు.

# ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యం అన్న సమంత




స్టార్ హీరోయిన్ సమంత తాజాగా తన అభిమానుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం చిన్న విషయం కాదని చెప్పుకొచ్చింది. తన మాటను గౌరవించే అభిమానులు ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపింది. ఇక తన అభిమానుల్లో చాలామందికి వినోదం, ఫ్యాషన్, మేకప్‌పై ఆసక్తి ఎక్కువ ఉంటుందని పేర్కొంది. వారిని చూసి ఎన్నో విషయాలపై తన అభిప్రాయాన్ని మార్చుకున్నానని, కొత్త అంశాలపై అవగాహన వచ్చినట్లు తెలిపింది. తన మాటలు కొద్దిమందిపై ప్రభావం చూపినా తనకు ఆనందమేనని పేర్కొంది. వీటి ద్వారా కొంతమంది లో అయినా మార్పు తీసుకురాగలిగితే అంతకు మించి తానేం కోరుకోను అంటూ చెప్పుకొచ్చింది. ఇక తన మనసుకు నచ్చిందే చేస్తానని సమంత ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఏ నిర్ణయం తీసుకున్నా అది సరైనదా.. కాదా, అని ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తానని తెలిపింది. మానసికంగా ప్రశాంతంగా లేకపోతే శారీరకంగా కూడా ఫిట్‌గా ఉండలేదని పేర్కొంది. అందుకే తానెప్పుడూ మెంటల్ హెల్త్‌కు ప్రాధాన్యత నిస్తానని వెల్లడించింది. అందుకోసం అవసరమైన వ్యాయామాలు కూడా చేస్తుంటానని వివరించింది.

# 3న వస్తున్న.. ఆ ఒక్కటీ అడక్కు




అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న 'ఆ ఒక్కటీ అడక్కు' చిత్రం మే 3న విడుదల కానుంది. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కింది. నూతన దర్శకుడు మల్లి అంకం దర్శకత్వం వహించారు. తాజాగా ఈ చిత్రం నుంచి సెకండ్ సింగిల్ 'హమ్మమ్మో'ను విడుదల చేశారు

ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యం అందించారు. యశస్వి కొండేపూడి ఆలపించారు. వెన్నెల కిషోర్, జామీ లీవర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ తదితరులు ఈ చిత్రంలో కనిపించనున్నారు.

## అంగట్లో బిఫార్మసీ సర్టిఫికెట్

# గల్లీకో మెడికల్ షాపు

- రాష్ట్రంలో విచ్చలవిడిగా నకిలీ మందుల మాఫియా - డ్రగ్ ఇన్స్పెక్టర్ కి తెలిసిన పట్టించుకోరా.?
- ఇంటర్ చదివితే చాలు మెడికల్ షాప్ పెట్టుకోవచ్చా.? - నకిలీ మందులతో ప్రజల ప్రాణాలకు ముప్పు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో నకిలీ మందుల మాఫియా ఓవైపు చెలరేగిపోతుంటే మరోవైపు మెడికల్ షాపుల నిర్వహణ హస్తవ్యస్తంగా మారింది. కనీస విద్యార్హతలు లేని వాళ్ళు కూడా మెడికల్ షాపులను ఏర్పాటు చేసుకొని నకిలీ మందులు అమ్ముతూ ఎలాంటి విద్యార్హతలు లేని వాళ్ళని కూడా అందులో ఉద్యోగులుగా పెట్టుకుంటూ దర్జాగా వ్యాపారం చేస్తుంటే దాడులు చేసి సిజ్ చేయవలసిన అధికారులు నెల నెల మామూలులతో సర్దుకుపోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాదులో గల్లీకో మెడికల్ షాప్ వెలుస్తున్న డ్రగ్ ఇన్స్పెక్టర్లు తూతూ మంత్రముగా సందర్శించి అనుమతులు ఇస్తున్నారు. బి ఫార్మసీ చదువుకున్న వాళ్ళు మెడికల్ షాప్ పెట్టాలి. అందులో వాళ్ళు ఖచ్చితంగా విధులు నిర్వహించాలి కానీ అందుకు విరుద్ధంగా ఇంటర్మీడియట్, ఆపై చదువులు చదువుకున్న వాళ్ళు కూడా ఇష్టానుసారంగా మెడికల్ షాప్ లను పెడుతున్నారు. దానికి కారణం మార్కెట్లో బి ఫార్మసీ సర్టిఫికెట్లను తాకట్టు పెట్టుకొని సంవత్సరానికి 15 నుంచి 20 వేల రూపాయలకు ఇస్తున్నారు. బీఫార్మస్ సర్టిఫికెట్ తీసుకొని మెడికల్ షాపులను నడిపిస్తున్నారని, డాక్టర్ రాసిచ్చిన చిట్టి లేకపోయినా సరే కడుపు నొప్పికి తలనొప్పికి, జ్వరానికి మిగతా వాటికి వచ్చి గోలీలు కావాలని అడుగుతే ఇస్తున్నారు. బీఫార్మసీ చదువుకున్న వాళ్లు మాత్రమే మెడికల్ షాపులో మందులు అమ్మవలసి ఉంటుంది కానీ, అంకట్లో బీఫార్మసీ సర్టిఫికెట్లు విచ్చలవిడిగా దొరకడంతో నిబంధనలు తుంగలో తొక్కి ఎక్కడపడితే అక్కడ మెడికల్ షాపులు ఓపెన్ చేసుకొని మెడికల్ షాప్ లో నాసిరకమైన మందులను అమ్ముతున్నారని, మెడికల్ షాపుల పై ఫిర్యాదు చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్లు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి పోతున్నారని, ఇక సికింద్రాబాద్ పోటీలలో ఉండే మెడికల్ డిస్ట్రిబ్యూటర్లు నకిలీ మందులను యదేచ్ఛగా విక్రయిస్తున్నారు వాటినీ తనిఖీలు చేయడంలో పూర్తిగా విఫలమైనారు డ్రగ్ ఇన్స్పెక్టర్లు. చాలా వరకు మార్కెట్లో నకిలీ మందులను మెడికల్ డిస్ట్రిబ్యూటర్లే సప్లై చేయడం బహిరంగ రహస్యమే అయినా వాళ్లపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకోవలసిన అధికారులు వాళ్లకు దాసోహం గా మారిపోయారన్న విమర్శలు ఉన్నాయి.

ఎక్కడ లేని భారీ డిస్కౌంట్ లను మెడికల్ షాప్ లో ప్రజలకు చూపిస్తూ ప్రజలను ఆకర్షించుకుంటూ కొన్ని పేరుగాంచిన మెడికల్ దుకాణాలు కూడా ఫార్మసిస్టు లేకుండానే మందులు అమ్ముతున్నారని, బి ఫార్మసీ సర్టిఫికెట్ ఒకరి పైన తీసుకుని వేరే వాళ్ళు ఆ షాపుల్లో పని చేస్తూ మందులు అమ్ముతున్న కూడా డ్రగ్ అధికారులకు ఈ విషయం తెలిసిన పట్టించుకోకుండా తమకు కావలసిన పనిని తాము కానిచ్చుకుంటున్నారు. ప్రజల ప్రాణాలపైకి ప్రమాదం వస్తే దానికి బాధ్యులు ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డ్రగ్ అండ్ కంట్రోల్ అధికారులు వేరొకరి పేరుతో బీఫార్మసీ సర్టిఫికెట్ తీసుకొని వేరొకరు మెడికల్ షాపులు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నకిలీ మందుల మాఫియా పై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రంలో చిత్రవిచిత్రమైన సంఘటనలు

## - ట్విట్టర్ వార్ మొదలుపెట్టిన కేసీఆర్

**మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ట్విట్టర్ (ఎక్స్)లో ఖాతా తెరిచారు. మొదటగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు, బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఆయన మహబూబ్ నగర్ లోక్ సభ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. పాలమూరులో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగుతోంది. ఏ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారో ప్రస్తుతం అదే నియోజకవర్గంలో కేసీఆర్ పర్యటిస్తున్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సమయలో పాలమూరులో ఉండేలా కేసీఆర్, బీఆర్ఎస్ ప్లాన్ చేశాయని అంతా భావిస్తున్నారు. ట్విట్టర్ లో ఎంట్రీ ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అప్పుడే ట్వీట్ వార్ మొదలుపెట్టారు.

**- తెలంగాణలో చిత్రవిచిత్రమైన సంఘటనలు అంటూ ట్వీట్**

తెలంగాణ రాష్ట్రంలో చిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయని కేసీఆర్ ట్వీట్ చేశారు. కరెంటు పోవడం లేదని ప్రతి రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఊదరగొడుతున్నారని సెటైర్లు వేశారు. కానీ అసలు పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు.

తాను గంట కిందట మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తుంటే రెండు సార్లు కరెంటు పోయిందని తన ట్వీట్ లో కేసీఆర్ రాసుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీకి కరెంట్ ఇవ్వడం రాదని, వైఫల్యం కనిపిస్తుందని విమర్శించారు. తనతో పాటు ఉన్న మాజీ ఎమ్మెల్యేలు, వారి నియోజకవర్గాల్లో సైతం రోజుకు 10 సార్లు కరెంటు పోతోందని తనకు చెప్పారని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనా వైఫల్యానికి ఇంతకన్నా నిదర్శనం ఏముంటుంది అన్నారు. రాష్ట్ర ప్రజలు, మేధావులు ఈ పరిస్థితులపై ఇకనైనా ఆలోచించాలని, జై తెలంగాణ అని కేసీఆర్ ట్వీట్ చేశారు.



# ఏపీలో ముగిసిన నామినేషన్ల పరిశీలన

- ప్రధాన పార్టీల అభ్యర్థులందరి నామినేషన్లు ఓకే
- రెండు రోజుల పాటు కొనసాగిన స్క్రూటినీ
- ఆ నియోజకవర్గంలో భారీగా నామినేషన్లు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తైంది. దీంతో బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య మీద ఓ స్పష్టత వచ్చింది. ఏపీలో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఏప్రిల్ 25వ తేదీతో ముగిసింది. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన కార్యక్రమం చేపట్టారు. అయితే శుక్రవారమే పూర్తి కావాల్సిన నామినేషన్ల పరిశీలన ఆలస్యమైంది. దీంతో శనివారం వరకూ కొనసాగింది. అయితే నామినేషన్లు పెద్ద సంఖ్యలోదాఖలు కావటంతోనే స్క్రూటినీకి సమయం పట్టినట్లు అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఏపీలోని 25 లోక్ సభ స్థానాలకుమొత్తం 686 నామినేషన్లు దాఖలయ్యాయి. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో పాటు, స్వతంత్ర అభ్యర్థులు కలిపి మొత్తం 686 నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే 686 నామినేషన్లలో 503 నామినేషన్లకు రిటర్నింగ్ అధికారులు ఆమోదం తెలిపారు. ఇక వివిధ సాంకేతిక కారణాలతో 183 నామినేషన్లను తిరస్కరించారు. లోక్ సభ స్థానాలకు సంబంధించి అత్యధికంగా గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి 47 నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే శ్రీకాకుళం లోక్ సభ స్థానానికి అత్యల్పంగా 16 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇక అసెంబ్లీ నియోజకవర్గాల సంగతికి వస్తే ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటికి మొత్తం 3,644 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. మొత్తం 3 వేల 644 నామినేషన్లలో ఎన్నికల పరిశీలన తర్వాత 2,705 నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు ఆమోదించారు. వివిధ కారణాలతో 939 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అత్యధికంగా తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గానికి 52 నామినేషన్లు దాఖలయ్యాయి. అత్యల్పంగా చోడవరం నియోజవర్గంలో 8 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అయితే నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 29 వరకూ గడువు ఉంది. ఈ నేపథ్యంలో అప్పటిలోగా ఎంతమంది నామినేషన్లు ఉపసంహరించుకుంటారు

ఎంతమంది బరిలో ఉంటారనే దానిపై స్పష్టత వస్తుంది. నామినేషన్ల ఉపసంహరణ పూర్తైన తర్వాత అభ్యర్థుల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది. ఏపీ ఎన్నికల పోలింగ్ మే 13వ తేదీ జరుగుతుంది. ఎన్నికల ఫలితాలు జూన్ నాలుగో తేదీన ప్రకటిస్తారు.

## ఓ బి సి రాష్ట్ర కన్వీనర్‌గా సునీత సంపత్ నియామకం



తాండూర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ గా సునీత సంపత్ ను నియమిస్తున్నట్లు ఓ బి సి చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సునీత సంపత్ మాట్లాడుతూ తనను నమ్మి ఇంత మంచి బాధ్యతలు ఇచ్చినందుకు ఓబీసీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ పదవి ఇచ్చినందుకు శ్రీకాంత్ గౌడ్ కి పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కు, రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

# రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి

- కార్యకర్తలకు ఖమ్మం మంత్రుల పిలుపు
- పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశం
- పాల్గొన్న మంత్రులు పొంగులేటి, తుమ్మల
- పాలేరు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని



**ఖమ్మం (ప్రశ్న న్యూస్) :** ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మతోన్మాద బీజేపీ సర్కారును గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్‌సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని అన్నారు. నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలగాంణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు క్లళెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో.... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మధ్దినేని స్వర్ణ ఐకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం సోషల్ మీడియా ఇంఛార్జిగా బాపట్ల కృష్ణమోహన్



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** గత ప్రభుత్వంలో జర్నలిస్టుల జరిగిన ప్రతి దాడిలను, అరెస్టులను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఏకైక జర్నలిస్టుల సంఘం 'తెలంగాణా రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఒక్కటే. అందులో ఎలాంటి సందేహం లేదు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ఇంఛార్జిగా బాపట్ల కృష్ణమోహన్ ను నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కృష్ణమోహన్ ఎన్నో సామాజిక సమస్యలపై సుధీర్ఘ పోరాటాలు చేశారు. పలు సందర్భాలలో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం సోషల్ మీడియా ఇంఛార్జిగా బాధ్యతలు అప్పగించటం తనకు ఎంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా బాపట్ల కృష్ణమోహన్ పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588